నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
ఆదివారం | 1 ఫిబ్రవరి 2026 | పేజీలు 8



# ఏసిబి అదుపులో దర్శి కమిషనర్

## తెల్లవారుజాము నుంచే కమిషనర్ మహేశ్వరరావు ఇంట్లో సోదాలు

## ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్టు నిర్ధారణ

## ఏకకాలంలో అయిదు చోట్ల సోదాలు చేపట్టిన అధికారులు

## నగదు, బంగారం, స్థిరాస్తి దస్తావేజులు, డాక్యుమెంట్లు స్వాధీనం

దర్శి, మేజర్‌న్యూస్: ఆదాయానికి మించి ఆస్తుల కేసులో దరిశి మున్సిపల్ కమిషనర్ మహేష్‌రావు ఇంట్లో ఏసిబి సోదాలు నిర్వహించారు. ఏకకాలంలో ఐదు చోట్ల ఈ సోదాలు జరిగాయి. దర్శి మున్సిపల్ కమిషనర్ యాదల మహేశ్వరరావు అవినీతికి పాల్పడుతున్నారని ఏసిబి అధికారులకు సమాచారం అందడంతో స్పందించిన అధికారులు శనివారం తెల్లవారుజామున కమిషనర్ ఇంటిలో సోదాలు చేపట్టారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కూడా తనిఖీలు నిర్వహించారు. విధి నిర్వహణలో ఆదాయానికి మించి అక్రమాసులు కమిషనర్ కూడగట్టినట్లు అధికారులు నిర్ధారణకు వచ్చారు. 2023 జనవరిలో దర్శి మున్సిపాలిటీలో కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు జరిపిన సోదాలలో స్థిరాస్తి దస్తావేజులు, పలు రకాల డాక్యుమెంట్లు, బంగారం, నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కమిషనర్ స్వగ్రామమైన సత్తెనపల్లి, నరసరావుపేట, వినుకొండ, ఒంగోలు ప్రాంతాల్లో కూడా సోదాలు కొనసాగుతున్నాయి. పూర్తి వివరాలు మిగతా 6లో





# జిల్లాలో ముందస్తు పింఛన్ల పండుగ





















# సభ్య సమాజం సిగ్గుపడేలా అంబటి వ్యాఖ్యలు

## ఎన్నికల్లో వాతలు పెట్టినా మారని వైకాపా నేతలు

## నోరు అదుపులో పెట్టుకోకుంటే ప్రజలే తరిమి కొడతారు

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు కర్రకాల్చి వాత పెట్టినా ఆ పార్టీ నేతల్లో ఎలాంటి మార్పురాలేదని ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు డాక్టర్ స్వామి, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, డాక్టర్ ఉగ్ర, ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్రవర్మ, ఎంఎం కొండయ్య, బిఎన్ విజయకుమార్, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, ఇన్‌ఛార్జిలు గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్‌బాబులు మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. సభ్య సమాజం సిగ్గుపడేలా చంద్రబాబుపై అంబటి జుగుప్సాకర వ్యాఖ్యలు హేయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్లకు కక్కుర్తి పడి పరమ పవిత్రమైన శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేయడమే కాకుండా సిగ్గు లేకుండా బుకాయిస్తున్నారని దుయ్యబట్టారు. అల్లర్లు రాజేసి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు జగన్ అండ్ కో కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఆ కుట్రలో భాగంగానే అంబటి ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకుంటే ప్రజలే తరిమి కొడతారని హెచ్చరించారు.

# తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నిజం

## ఒక్క శాతం కూడా మంచి నెయ్యి వాడనేలేదు

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆగ్రహం

## అయినా ఉనికి కోసమే వైసీపీ నేతల ఆరాటం

## లోకేష్ నాయకత్వంలో అభివృద్ధిలో ముందడుగు

## మీడియా సమావేశంలో మంత్రి ఆనం, ఎమ్మెల్యే ఇంటూరి, బీద రవిచంద్ర, దివి శివరాం

కందుకూరు, మేజర్‌న్యూస్: భక్తులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ ముమ్మాటికి నిజమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. కేవలం రసాయనాలు ఉపయోగించి తయారు చేసిన కల్తీనెయ్యి లడ్డు తయారీలో ఉపయోగించారని, కనీసం ఒక్క శాతం కూడా మంచి నెయ్యిని వాడలేదని మంత్రి తెలిపారు. సిబిఐ, సిట్ దర్యాప్తులో అధికారులు ఇదే తేల్చారన్నారు. కందుకూరు పర్యటనకు వచ్చిన ఆయన స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో శనివారం మీడియాతో మాట్లాడారు. సుప్రీంకోర్టు నియమించిన కమిటీ అన్ని విధాలుగా దర్యాప్తు చేసి,



కల్తీ నెయ్యి గుట్టు విప్పిందని వెల్లడించారు. సిట్ నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించిందని, కొద్దిరోజులు ఆగితే, స్కాంలో సూత్రధారులు ఎవరు, ఎంతెంత మింగేశారో లెక్కలు బయటికి వస్తాయన్నారు. అయితే వాస్తవాలను దాచిపెట్టి, వైసిపి పదేపదే అబద్ధాలు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఒక అబద్ధాన్ని ఎన్నిసార్లు చెప్పినా, అది ఎప్పటికీ నిజం కాదని విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

**దేవుళ్లతో పెట్టుకుని 11కే పరిమితమయ్యారు!**

విజయనగరం జిల్లా రామతీర్థంలో రాముడి విగ్రహ తల వేరు చేయడం, అంతర్వేది, కొండ బిట్రగుంటలలో స్వామివారి రథాలను తగలబెట్టడం, మిగతా 6లో



# ప్రతి ఇంటికి ప్రగతి, సంక్షేమమే లక్ష్యం

## కొడవలివారిపాలెంలో రూ 3.25 కోట్లతో అభివృద్ధి పనులు

## కేశవరప్పాడులో రూ.29 ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

## స్వర్ణపాలెంలో 20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



8 లో...

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# గౌరవ డాక్టరేట్ అందుకున్న పులివర్తి సోమయ్య



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు గ్రామానికి చెందిన ఎస్ ఇన్ఫో కంప్యూటర్ ఎడ్యుకేషన్ అనేక మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడం గుర్తించి ఆ సంస్థ డైరెక్టర్ పులివర్తి సోమయ్య కు శనివారం తమిళనాడు రాష్ట్రంలోని హోసూర్ లో ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ, రీసెర్చ్ యూనివర్సిటీ వారు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ అవార్డును అందజేశారు. పులివర్తి సోమయ్య 2000వ సంవత్సరంలో గ్రామీణ ప్రాంతమైన కొల్లూరులో ఎస్ ఇన్ఫో కంప్యూటర్ విద్య సంస్థను ఏర్పాటుచేసి సుమారు 12,000 మంది విద్యార్థులకు కంప్యూటర్ రంగంలో విద్య అందించారు. దీనిలోనే భాగంగా సుమారు 8000 మంది విద్యార్థులకు ఉచిత శిక్షించి ప్రభుత్వం సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ అందుకున్న పులివర్తి సోమయ్య మాట్లాడుతూ తొలిత హైదరాబాదులోని ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా పైలెట్ ప్రాజెక్టుగా ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం తీసుకుని అప్పట్లో అనేకమంది విద్యార్థులకు ఉచిత శిక్షణ,మరియు సర్టిఫికెట్ ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చేయడం జరిగింది. అదేవిధంగా అనేక స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్య పై శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ అందజేయడం జరిగిందన్నారు,మా సంస్థలో శిక్షణ పొంది విద్యార్థులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మరియు విదేశాలలో ప్రైవేటు , ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ గౌరవ డాక్టరేట్ అవార్డు నాకు రావడం సంతోషకరంగా ఉందన్నారు. ఆయనకు డాక్టరేట్అవార్డు రావడం పట్ల కొల్లూరు లోని పలు రంగాలలోని వ్యక్తులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.



## చీరాలలో మహాత్మాగాంధీకి నివాళులు

చీరాల, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశాలతో చీరాల పట్టణంలోని నల్ల గాంధీ, తెల్ల గాంధీ మరియు మున్సిపల్ కార్యాలయంలో విగ్రహం, చిత్రపటాలకు కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు.సత్యం, అహింసలను ఆయుధాలుగా చేసుకుని బ్రిటిష్ పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం సాధించిన గాంధీ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, యువ నాయకుడు మద్దులూరి గౌరీ అమర్నాథ్ ఈ కార్యక్రమలో మహాత్మా గాంధీ విగ్రహలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతి ఐక్యత, సమగ్రత కోసం గాంధీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. స్వదేశీ, మహిళా సాధికారత, గ్రామ స్వరాజ్యం వంటి గాంధీ ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎంపిపి పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని ఎన్టీఆర్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాలను శని వారం ఎంఈఓ సత్యనారాయణ సందర్శి ంచారు. ఈ సందర్భంగా పాఠశాల లోని రికార్డులను పరిశీలించి విద్యార్థుల హాజరు పట్టికలను తనిఖీ చేశారు. అనం తరం విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని విద్యా ర్థులకు మధ్యాహ్నం పెడుతున్న భోజన మెనూ అమలుతీరును పరిశీలి ంచారు. విద్యార్థులకు తప్పనిసరిగా మెనూ ప్రకారం భోజనాన్ని అందిం చాల ని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సాయం

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణం 20 వ వార్డుకు చెందిన జల్లి బాగ్యమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని పార్టీ నేతలు మాజీ కౌన్సిలర్ పంతగాని ప్రేమలత చార్లెస్ లు శనివారం మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన మంత్రి అనగాని సత్యప్రసాద్ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధితురాలుకు అందించాలని ఆదేశించిన వెంటనే మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ సారధ్యంలో ప్రభుత్వ వైద్యశాల చికిత్స పొందుతున్న బాధితురాలికి టీడీపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు మేకా రామకృష్ణ, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థాన పాలక మండలి సభ్యులు జి.వి.నాగేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు జి.పి.రామారావు, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు దున్నా జయప్రద, టౌన్ టీడీపీ మహిళా కమిటి అధ్యక్షురాలు కాళేపల్లి హారిక, మాజీ కౌన్సిలర్ పంతగాని ప్రేమలత చార్లెస్ తదితరులు బాధితురాలికి ఆర్థిక సహాయం అందజేశారు.

## ఎంపిడిఓ నుంచి డిఎస్పీగా ఎంపికైన అఖీబ్ జావేద్



మార్టూరు, మేజర్‌న్యూస్: యద్దనపూడి ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న అఖీబ్ జావేద్ గ్రూప్-1 ఫలితాలలో డీఎస్పీగా ఎంపిక అయ్యారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం రావెల గ్రామానికి చెందిన జావేద్ నిట్ కాలికట్ లో 2018లో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. 2022 వరకు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా మాచర్ల సమీపంలోని సిరిగిరిపాడులో పనిచేశారు. అనంతరం 2018 గ్రూప్ వన్ ఫలితాలలో ఎంపీడీవోగా ఎంపికైన జావేద్ డైరెక్ట్ ఎంపీడీవోగా ఇప్పటివరకు యద్దనపూడిలో విధులు నిర్వహిస్తూ వచ్చారు. ప్రస్తుతం విడుదలైన గ్రూప్-1 ఫలితాలలో డిఎస్పీగా ఎంపికైన అకీబ్ జావేద్ ను మండలంలోని పలువురు అధికారులు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## 5 లక్షల భీమా చెక్కును అందజేసిన ఎరిక్షన్‌బాబు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న గుడిపాడు గ్రామానికి చెందిన దొడ్డ రమేష్ బాబు, ఇటీవల మేడపీ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దొడ్డ రమేష్ బాబు కుటుంబానికి భరోసా కల్పిస్తూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తరుపున జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మృతుని తల్లిదొడ్డ ఆదిలక్ష్మమ్మకు 5 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శనివారం అందజేశారు. ఈ కార్యక్ర మంలో దోర్నాల మండల టిడిపి అధ్యక్షులు షేక్ మాబు, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షుడు ఏరువ మల్లికార్జున్ రెడ్డి, దొడ్డ శేషాద్రి, ఇరకసాని దేవయ్య, వల్లపునేని కాశయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు చంటి, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యం



పామూరు, మేజర్‌న్యూస్: పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం అని టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి అన్నారు. శనివారం మండలంలోని బొట్లగూడూరు గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రగొల్ల బాల, కోటపాటి రాజా, కోటపాటి నరసింహారావు, గూడూరి వెంకటాద్రితో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో జరుగుతున్న ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నారు.

## వీఆర్‌ఏలకు వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: విఆర్‌ఏలకు వేతనం రూ.26వేలు ఇవ్వాలని, లేబర్ కోర్టు రద్దు చేయాలని కోరుతూ డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రం డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసరావుకి శనివారం వీఆర్‌ఏలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉమ్మడి ప్రకాశంజిల్లా సిఐటియు కార్యదర్శి రాయలమాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన సందర్భంగా వీఆర్‌ఏ లకు గతపది సంవత్సరాల నుండి జీతాలు పెరగలేదని, మన ప్రక్కన ఉన్న తెలంగాణ రాష్ట్రంలో వీఆర్‌ఏలకు పేస్కేల్ జీతాలు అమలు చేస్తున్నారని, మన రాష్ట్రంలో కేవలం రూ.11వే లు మాత్రమే జీతాలు చెల్లిస్తు న్నారని, ఈ జీత ంతో కుటుంబాలు గడవక వీఆర్‌ఏలు అప్పులు పాలవుతున్నాన్నారు. ఈ కార్యక్రమంలో యూని యన్ నాయకులు నోరు బోయిన అంకయ్య, వెంకట్రావు ,చెన్నమ్మ, దేవమ్మ, కోటయ్య, సుబ్బ రాయుడు, సత్యానందం, ప్రభాకర్, స్రవంతి, వెంకటయ్య, కుమారి, మీరమ్మ పాల్గొన్నారు.

## విహారయాత్రకు రూ.50 వేలు ఆర్థిక సాయం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని మొగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థుల విహార యాత్రకు శనివారం రూ.50వేలు ఆర్థిక సహాయం శ్యామల వెంకట రెడ్డి ఫౌండేషన్ చైర్మన్, ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని దత్తతకు తీసుకున్న కుటుంబం

సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న ఒక చిన్నారిని, కారా (CARA) నూతన మార్గదర్శకాల ప్రకారం ఢిల్లీకి చెందిన దత్తత తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా దత్తతగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా నుంచి ఒక చిన్నారికి నూతన కుటుంబాన్ని కల్పించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. పిల్లలు లేని దంపతులు మిషన్ వాత్సల్య పోర్టల్‌లో నమోదు చేసుకుంటే ప్రభుత్వం చట్టబద్ధమైన విధానంలో దత్తత ద్వారా పిల్లలను అందిస్తుం దని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహి ళా, శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి డి. రా ధా మాధవి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి పురుషో త్తమ రావు, బాలల సంరక్షణ అధికారి కృష్ణ, రోజిలిన్ శిశు గృహ మేనేజర్, దత్తత తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలం నక్కల పాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశా లలో పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహశీల్దారు ఏ.వి.ఎస్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పౌరుల హక్కులను గురించి వివరించారు. ఎస్సీల పట్ల సాంఘిక దురాచారాలు జరుగుతున్నాయా? అత్యాచార సంఘ ఓటనలు జరుగుతున్నాయా? రెండు గ్లాసుల విధా నాలను అమలులో ఉన్నాయా? ఉంటే ఆ వివరాలను తెలి యజేయటానికి ఎటువంటి భయం సంకోచం లేకుండా తెలి యజేయాలని కోరారు. గ్రామ ప్రముఖు లు చిలుకూరి శ్రీనివాసరావు, ఆర్.ఐ, వి.ఆర్.ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులకు పింఛన్లు పంపిణీ



కర్లపాలెం, మేజర్ న్యూస్: కర్లపాలెం మం డలం ఎట్రావారిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు ఆదేశాలతో ఇంటింటికి వెళ్లి గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి చీరాల శ్రీనివాసరెడ్డి,వార్డు మెంబర్స్ నాగిరెడ్డి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## శివాలయానికి లక్ష విరాళం అందజేసిన టిడిపి నేత రవికుమార్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవ స్థానం అభివృద్ధి పనులకు పట్టణానికి చెందిన టిడిపినేత మారెళ్ల రవికుమార్, లక్ష్మీనారాయణమ్మ దంపతులు 1లక్ష రూపాయలు విరాళంను దేవస్థానం అభివృద్ధి కమిటీ ప్రతి నిధులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో దాత మారెళ్ల రవికుమార్, ఉప సర్పంచ్ పి.నరసయ్య,ప్రముఖులు యన్.సి.మాలకొండయ్య, గ్రంధి హేమసుందరం, ఇండ్ల వెంకటసత్యం, బోయళ్ల నారా యణరెడ్డి, నాయుడు నారాయణ, రేనాటి వెంకటేశ్వర్లు, గుడి పాటి రామారావు, పోకల మాలకొండయ్య పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమంలో ఆదర్శంగా 'కూటమి'



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధిలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఆదర్శంగా నిలిచినట్లు పలువురు టిడిపి నాయకులు అన్నారు. శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వి.బైలు గ్రామంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి నాగిశెట్టి చెన్నమ్మ మాలకొండయ్య సూచనల మేరకు మాజీ సర్పంచ్, భైరవకోన ట్రస్టుబోర్డు మెంబర్ సారె వెంకటసుబ్బయ్య, పలువురు నాయకులు లబ్ధిదారులకు పింఛన్లు నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో సారె వెంకటసుబ్బయ్య, జమకాల బ్రదర్స్, స్థానిక నాయకులు, సచివాలయం సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులో శనివారం టిడిపి నాయకులు లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒకరోజు ముందుగానే లబ్ధిదారుల కు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర ప్రజల మీద ఉన్న ప్రత్యేక అభిమానం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, మాజీ ఎంపీపీ, మండల టిడిపి అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, గ్రామ ఉపసర్పంచ్ కామని వెంకట్రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# అంబటి రాంబాబును తక్షణమే అరెస్టు చేయాలి

### పట్టణ టిడిపి డిమాండ్



చీమకుర్తి, మేజరన్యూస్: తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి తయారీలో కూరుకుపోయిన వైసీపీ ప్రజల దృష్టి మళ్లించేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తోందని టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ అంటేనే బూతుల పార్టీ అని మరోసారి నిరూపించుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తల్లిని దూషించిన అంబటి రాంబాబుని తక్షణమే అరెస్ట్ చేసి క్షమాపణ చెప్పించాలని చీమకుర్తి పట్టణ తెలుగు దేశం పార్టీ తరపున డిమాండ్ చేశారు. అంబటి వ్యాఖ్యలు అందరూ తీవ్రంగా ఖండించాలి, అంబటి లాంటి బూతుల నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే మిగతా నాయ కులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడటం నేర్చుకుంటారన్నారు. ఈ సమా వేశంలో ఎఎంసీ చైర్మన్ మన్నం ప్రసాద్, పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, గొల్లపూడి సుబ్బారావు, కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం, రావిపాటి రాంబాబు, కె.గంగాధర్ రావు, సూరంపల్లి హను మంతరావు, రామినేని యోగయ్య, గొల్లపూడి కోటు, మూలే పాపిరెడ్డి, ఎస్కే జాని, అవనిగడ్డ శేషారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ప్రయోజనాలే లక్ష్యం

### అమరావతి జెఏసి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు



పొదిలి, మేజర్‌న్యూస్:ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం మరియు వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని అమరావతి జెఏసి రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. శనివారం ఆయన తన స్వగ్రామమైన తర్లుపాడుకు వెళ్తూ మార్గమధ్యలో పొదిలి పట్టణంలో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ అధి కారులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. బొప్పరాజు వెంకటేశ్వర్లు రాకను పురస్కరించుకుని పొదిలి తహ సీల్దార్ ఎం.వి.కృష్ణారెడ్డి ఆయనను మర్యాదపూర్వ కంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి ఆయన్ని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందితో బొప్పరాజు కొద్దిసేపు ముచ్చటిం చారు. బొప్పరాజును కలిసిన వారిలో వీఆర్వోల జిల్లా కార్యవర్గ సభ్యులు కే. జానయ్య, కిలారిసుబ్బారావు పలువురు రెవెన్యూ సిబ్బంది, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యతోనే జీవితంలో వెలుగులు

దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకుని ఉన్నత శిఖరాల అధిరోహించాలని విద్యావంతలైతేనే తమ జీవితాల్లో వెలుగులు ఉంటాయని తహసీల్దార్ ఎం శ్రావణ్ కుమార్ అన్నారు. మోడల్ స్కూల్ వార్షికోత్సవం శనివారం జరగగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాసిల్దార్ శ్రావణ్‌కుమార్ హాజరయ్యారు. వార్షికోత్సవం ఎస్ఎంసి చైర్మన్ గోపుశెట్టి అనూష అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ త్వరలో జరగబోవు 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత శ్రేణిలో పాసు కావాలని ఆయన కోరారు. కార్యక్రమం అనంతరం తహసిల్దార్ శ్రావణ్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హసీనా భాను ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అలాగే కొర్రపాటివారిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ఎంపీడీవో పి.అజిత, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు పాల్గొన్నారు.





## మల్లిఖార్జునరావు పదవీ విరమణ సన్మానసభ

కొండేపి, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దాసిరెడ్డిపాలెంలో శనివారం నాడు సహిత విద్యాశిక్షకుడిగా పనిచేస్తున్న నూతలపాటి మల్లిఖార్జున రావు పదవీవిరమణ సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెరుకూరి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు విచ్చేసి చిన్నారులకు, వారు చేసిన సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా మల్లిఖార్జునరావు ఆయన సతీమణి కృష్ణవేణిని పూలమాలతో దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల సహిత విద్యా శిక్షకులు, పాఠశాల సిబ్బంది పిచ్చమ్మ, దైవకృప, పావని, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీయే రాజ మార్గం

దర్శి, మేజర్‌న్యూస్: చిన్న చిన్న విషయాలకు గొడవలు పడొద్దు అని, రాజీయే రాజమార్గం అని సీనియర్ సివిల్ జడ్జి శివశంకర్ రెడ్డి అన్నారు. కోర్టు భవనాల సముదాయంలో శనివారం లోక్ ఆదాలత్ జరిగింది. ఈ సందర్భంగా జడ్జి శివ శంకర్ రెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి కేసులు కోట్లు వరకు వెళ్లి వెళ్లొద్దని ఆయన సూచించారు. ఏదైనా సమస్య ఉంటే పెద్దమనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కక్షి దారులు పాల్గొన్నారు.

## తిరుమలనాథస్వామి దేవస్థానంలో ప్రత్యేకపూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె సమీపంలో తిరుమలకొండపై వెలసిన అతిపురాతన శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథ స్వామికి పంచామృత అభిషేకం పూజలు చేసి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను స్వామివారి సేవకులు రామ్మూర్తి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పెన్షన్ పంపిణీ చేసిన కుక్కపల్లి ఏడుకొండలు

పంగులూరు, మేజర్‌న్యూస్: ఉద్యోగస్తుల జీతాల కంటే ముందుగా బడుగు బలహీన వర్గాలను అండగా ఉండడం కోసం ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుది అని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మాజీ జెడ్పిటిసి కుక్కపల్లి ఏడుకొండలు అన్నారు. శనివారం మండలంలోని ముప్పారం గ్రామంలో సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. రాష్ట్రం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కి అందరూ అండగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు , మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అద్దేపల్లి యోహాను, గ్రామ పార్టీ అధ్యక్షుడు వేల్పుల మరియదాస్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతల నాగేశ్వరరావు , బూత్ కన్వీనర్‌లు గరిమిడి రాఘవ రజినేషు, మాజీ ఎంపీటీసీ వలపర్ల భాస్కరావు గ్రామ నాయకులు తిరుమలశెట్టి వీరాంజనేయులు , పార్టీ మహిళా కోశాధికారి ఉప్పిరెట్ల శాంతి ,సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ రమ్య , మహిళా కానిస్టేబుల్ అనంతలక్ష్మి, లైన్ మ్యాన్ శంకర్ గ్రామ తెలుగుదేశం మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# ADDANKI MUNICIPALITY

### E-Procurement Tender Notice

| S. No. | Tender Notice Nos | Name of the Work | Estimate Amount (Rs.in Lakhs) |
|---|---|---|---|
| 1. | 125/NIT/2025-26 & 129/NIT/2025-26 | Addanki Municipality - BPS & LRS and General Funds - Formation of Gravel, Dismantling and De- Siltation of Drains | 46.00 |

| | | |
|---|---|---|
| Download Start Date & Time | 30/01/2026 | 6.00 PM |
| Download End Date & Time | 14/01/2026 | 6.00 PM |
| Receipts of Bids end Date & Time | 16/02/2026 | 4.00 PM |
| PQ Stage Opening Date & Time | 16/02/2026 | 4.01 PM |

For further details visit "www.eprocurement.gov.in"
Contact Phone No. : 7331143660

Commissioner,
Addanki Municipality



## టిడిపి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి అనగాని

రేపల్లె, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ హైదరాబాద్ వారు ఉద్ధరించిన తెలుగుదేశం పార్టీ నూతన క్యాలెండర్‌ను శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్స్ స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ హైదరాబాదు వారు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎన్టీ రామారావు ఆశయాలను కొనసాగిస్తున్నారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ గానీ అదేవిధంగా రక్తదాన శిబిరాలు గాని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనగాని అభిమాన సంఘ నాయకులు కొండపల్లి వెంకటేశ్వరరావు రేపల్లి పట్ట ణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక రామకృష్ణ, యేమి నేని సీతా రాము, దాసరి నాంచారయ్య, నాగరాజు, తెలు గుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బూరుగులమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి అనగాని

రేపల్లె మేజర్‌న్యూస్: పట్టణములో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ బూరుగులమ్మ అమ్మవారి 14వ తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా శనివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పాలక మండలి సభ్యులు మంత్రి అనగానికు ఆయన సోదరులు శివప్రసాద్ ను పూర్ణకుంభంతో వేదమంత్రాలతో ఘన స్వాగతం పలికి అమ్మవారి ఆశీస్సులను దీవెనలను అర్చకులు అందజేశారు.

## వైసిపి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ జనరల్ సెక్రటరీగా మాలకొండయ్య

కొండేపి, మేజర్‌న్యూస్: కొండపి మండలం మిట్ట పాలెం గ్రామానికి చెందిన మండవ మాలకొండయ్య రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ జనరల్ సెక్రెటరీగా నియమితులయ్యారు. ఆ మేరకు వైసిపి కేంద్ర కార్యాలయం నుండి నియామక పత్రం శనివారం ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై ఎంతో నమ్మకం ఉంచి తనకి పదవి అందించినందుకు పార్టీ ఆదేశాల మేరకు తూచా తప్పకుండా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. తనకు ఈ పదవి అందించడంలో తనకు సహకరించిన వైసిపి జిల్లా ఇంచార్జ కారుమూరి నాగేశ్వరరావు నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల బ్రహ్మానందరెడ్డి, పార్లమెంటు ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాజ్యసభ సభ్యులు, వైవి సుబ్బారెడ్డి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు నారాయణమూర్తికి నియోజకవర్గ ఇన్చార్జి ఆది మూలపు సురేష్‌కి ప్రత్యేకంగాకృతజ్ఞతలు తెలియజేశారు.

# ఒకరోజు ముందే పింఛన్ల పండుగ: మంత్రి అనగాని

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పెన్షన్ దారులకు ఒకరోజు ముందుగానే పండుగ వాతావరణశీ వచ్చిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలోని 13వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ నియోజకవర్గంలో 42 వేల 633 మంది లబ్ధిదారులకు 18 కోట్ల 37 లక్షల 22 వేల రూపాయలు పంపిణీ చేసినట్లు తెలిపారు పట్టణంలో 4250 మంది లబ్ధిదారులకు కోటి 85 లక్షల 70 వేల రూపాయలు రేపల్లె మండలం పరిధిలో 9678 మంది లబ్ధిదారులకు నాలుగు కోట్ల 13 లక్షల 89,500 నిజాంపట్నం మండలంలో 9905 మంది లబ్ధిదారులకు నాలుగు కోట్ల 27 లక్షల 11000 నగరం మండలంలో 9026 మంది లబ్ధిదారులకు మూడు కోట్ల 85 లక్షల 5000 రూపాయలు చెరుకుపల్లి మండలంలో 9774 మంది లబ్ధిదారులకు నాలుగు కోట్ల 25 లక్షల 46వేల 500 రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం





అధికారంలోనికి వచ్చిన తర్వాత ప్రజాసేవలో అనే కార్యక్రమం ద్వారా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి కూటమి పార్టీ శ్రేణులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు మూడు నెలలు పింఛన్ తీసుకోకపోయినా మొత్తం కలిపి నాలుగో నెల ఇచ్చేలా ఏర్పాట చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్,ఆర్డిఓ రామలక్ష్మి, తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు, కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, నిజాంపట్నం జిల్లా పరిషత్ సభ్యులు నర్రా సుబ్బయ్య, పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దండుప్రోలు పిచ్చియ్య, బాపట్ల పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షులు గుర్రం మురహరిరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ పంతాని సాయికుమార్,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక రామకృష్ణ పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ నాగూర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలి: ఎమ్మెల్యే ముత్తుముల



కొమరోలు, మేజర్‌న్యూస్: దద్దవాడ పంచాయతీలో నూతనంగా కొనుగోలు చేసిన చెత్త సేకరణ ట్రాక్టర్‌ను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. దద్దవాడ సచివాలయ ప్రాంగణంలో నూతన వాహనానికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా ట్రాక్టర్‌ను నడిపి అందరినీ ఉత్సాహపరిచారు. గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం మరియు చెత్త సేకరణను మరింత వేగవంతం చేయడం కోసం ఈ ట్రాక్టర్‌ను కేటాయించటం జరిగగిందని, గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, పారిశుద్ధ్య కార్మికులు మరియు ప్రజల సహకారంతో దద్దవాడను ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రవణమ్మ, తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మి, ఎంపీడీవో జెసి చెన్నారావు, మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, సొసైటీ బ్యాంకు చైర్మన్ బిజ్జం రవీంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ బిజ్జం వెంకట రామిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, ఎపిఓ మహాలక్ష్మి, ఏఓ రాజశ్రీ, పంచాయతీ సెక్రటరీ రమణ, పంచాయతీ సెక్రెటరీ రమణ, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ముంగిట సంక్షేమ ఫలాలు అందించటమే లక్ష్యం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని పేద ప్రజలకు సంక్షేమ పథకాలను వారి ఇంటి ముంగిటే అందించటం కూటమి ప్రభుత్వ లక్ష్యమని వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు,మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు అన్నారు. భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామంలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎంపీడీవో ఎస్ వెంకటరమణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ పేదలు, వృద్ధులు, వికలాంగులు మరియు సమాజంలోని అన్ని బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణకుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా, పల్లికోన మాజీ సర్పంచ్ రాయన ప్రసాదరావు, రావూరి ప్రసాద్, వేజెండ్ల శివరామ ప్రసాద్,మాజీ ఎంపీపీ వేజెండ్ల సతీష్,వి శేషుబాబు,రావూరి ప్రసాద్,వేములపల్లి జగన్నాథరావు,డొక్కు శ్రీనివాసరావులు, ఆదిన బసవ పున్నయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.54.13 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నగుడిపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. అనంతరం చిన్న గుడిపాడు గ్రామంలో 14 లక్షలతో మంజూరైన వాటర్ ప్లాంటుకు శంకుస్థాపన చేశారు. ఆరు లక్షలతో గోకులం షెడ్డుకు శంకుస్థాపన. 14. 63లక్షల నిధులతో బిసి స్కూలు అదనపు భవనానికి భూమి పూజ 9.50 లక్షలతో చెరువు అభివృద్ధి పనులకు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ పల్లె పండుగ 2.0 ద్వారా ప్రతి గ్రామంలో అవసరమైన పనులు గుర్తించి గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజల సంక్షేమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎస్‌కే మాబు, టి.ఎన్.టీ.యు.సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షులు ఏరువా. మల్లికార్జునరెడ్డి. లాయర్ వల్లపునేని కాశయ్య, దొడ్డ శేషాద్రి, చంటి, దేసు నాగేంద్రబాబు, అమ్మిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, అమ్మిరెడ్డి మల్లారెడ్డి, గాలి తాతిరెడ్డి, కటికల దానం, కటికల శ్రీనివాసులు, డి.సుబ్బారెడ్డి, ఎంపీటీవో లక్ష్మి ప్రసూన్నదేవి, ఆర్డబ్ల్యుసి ఏఈ భ్రమరాంబ దేవి, ఆర్ఐ వెలుదండ్ల నాగేశ్వరావు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి నెలా పేదల ఇంట పింఛన్ల పండుగ : ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల మేజర్‌న్యూస్: చీరాల మున్సిపాలిటీలో పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను ఎమ్మెల్యే మాలకొండయ్య లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా ఒకటవ తేదీ పెన్షన్లను ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఆంధ్ర రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ అధికమిస్తూ ప్రతి అవ్వ ప్రతి తాత చిరునవ్వుతో కూటమి పాలనలో ఆనందంగా ఉండాలన్న నేతల సంకల్ప దీక్షతో పెన్షన్ను పంపిణీ అందజేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ సుబ్బయ్య , ూవీజ చైర్మన్ కౌతరపు జనార్ధన్ , మల్లి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్, అధికారులు పాల్గొన్నారు.



## వేటపాలెం మండలంలో ...

వేటపాలెం మేజర్ న్యూస్ : వేటపాలెం మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ఇంటింటి పంపిణీ కార్యక్రమం శనివారం తెల్లవారుజామునే ప్రారంభమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీవిద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు ఒకటవ తేదీకి ముందుగానే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయితీ ఆనుములపేట, వేటపాలెం గ్రామం పోలేరమ్మ దేవాలయం పరిసర ప్రాంతాల్లో కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పింఛన్లు అందజేశారు. కూటమి ప్రభుత్వ సంపూర్ణ సహకారంతో చీరాల నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా

## క్రిస్టియన్‌పాలెంలో పేద కుటుంబానికి సిఎం రిలీఫ్ చెక్కు అందజేసిన మంత్రి స్వామి



ఒంగోలు, మేజర్‌న్యూస్: పేదల ఆరోగ్యానికి సిఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుందని రాష్ట్ర మంత్రి డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. కొండేపి నియోజకవర్గంలోని టంగుటూరు మండల పరిధిలోని పొందూరు గ్రామం క్రిస్టియన్ పాలెంకు చెందిన మల్లెల మోహన్‌రావు అనారోగ్య కారణాల చికిత్స రిత్యా సిఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ 41000 వేలు మంజూరు అయ్యింది. శనివారం తూర్పునాయుడు పాలెంలోని మంత్రి నివాసంలో మోహన్‌రావు కుమారుడు మల్లెల సురేంద్రకు స్వామి నగదు చెక్కును అందజేశారు. పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొందూరు గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యులు బలరాం, టిడిపి యువ నాయకులు బి. కృష్ణ, తదితరులు ఉన్నారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న జమకులదిన్నె సర్పంచ్



దర్శి, మేజర్‌న్యూస్: టిడిపి ప్రభుత్వంలో జరుగుతున్న సంక్షేమం అభివృద్ధి చూసే తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు, దర్శి నియోజకవర్గ అభివృద్ధికి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి పడుతున్న తాపత్రయం కృషి మరువలేనిదని తమ గ్రామ ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం టిడిపిలో చేరుతున్నట్లు జముకులదిన్నె గ్రామ సర్పంచ్ మర్రి సత్యనారాయణ అన్నారు. ప్రముఖులదిన్నె గ్రామంలో జముకుల దిన్నె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పంపిణీ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శనివారం పాల్గొన్నారు. గ్రామ సర్పంచి సత్యనారాయణ మరో 10 కుటుంబాలు గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారికి మెడలో తండవుల వేసి సాధారంగా టిడిపిలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో అభివృద్ధి పరుగులు తీరుతుందని రాష్ట్ర ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం అహర్నిశల కృషి చేస్తున్నారని సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ సహకారంతో దర్శి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తా

## సిమెంట్ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ డిపో ప్రాంగణంలో ప్రయాణికుల సౌకర్యార్థం చేపట్టనున్న అభివృద్ధి పనులకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. సుమారు రూ. 53 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ (సీసీ) రోడ్ల పనులకు ఎమ్మెల్యే, ఆర్టీసీ ఉన్నత అధికారులు కొబ్బరికాయ కొట్టి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ఆర్టీసీ బస్టాండును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా, ప్రయాణికులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. గత కొంతకాలంగా బస్టాండ్ ఆవరణలో ఉన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతం రూ.53లక్షల రూపాయల నిధులతో నాణ్యమైన రోడ్లను నిర్మిస్తున్నట్లు త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చెప్పడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం సత్యనారాయణ,



ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, ఈడీ నాగేంద్ర ప్రసాద్, సిటీఎం రవికాంత్, ఇంచార్జ్ డిఎం మౌనిక, కనిగిరి, పొదిలి డిఎంలు, మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, కౌన్సిలర్లు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు ట్రిబుల్ ఐటి సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తా

## మంత్రి స్వామికి విద్యార్థి జేఏసి బృందం వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ట్రిబుల్ ఐటీ సమస్యను చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్తానని మంత్రి డోల శ్రీబాలవీరాంజనేయస్వామి విద్యార్థి జేఏసి బృందానికి హామీ ఇచ్చారు. ఒంగోలులోనే ట్రిబుల్ ఐటిని కొనసాగించాలని ఏపి విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నాయుడు పాలెంలోని మంత్రి స్వామి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. గత వారం రోజుల నుంచి ట్రిబుల్ ఐటీలో రెండు వేల మంది విద్యార్థులు ఒంగోలులోనే కొనసాగుతామంటూ నిరసన ప్రదర్శన



చేస్తున్నారని వాళ్ళ సమస్య పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సిఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి స్వామి హామీ ఇచ్చారు.

# ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించాలి

## విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే ముత్తుముల సమీక్షా సమావేశం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం మధ్యాహ్నం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం నియోజకవర్గ అభివృద్ధిలో కీలక అడుగుగా నిలిచింది. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ చర్చలు సాగాయి. ఈ సమావేశంలో ముఖ్యంగా లో-వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని, నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య లో-వోల్టేజ్. దీనివల్ల గృహోపకరణాలు పాడైపోవడమే కాకుండా, రాత్రి సమయాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే



అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిని అధిగమించడానికి అవసరమైన అదనపు లైన్లు, కెపాసిటర్ల ఏర్పాటు పై చర్చించారు. రైతులకు సాగునీరు అందడంలో విద్యుత్ కొరత ఉండకూడదని అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. లోడ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వెంటనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేయాలని కోరారు. సాగులో ఉన్న ప్రతి ఎకరాకు నాణ్యమైన విద్యుత్ అందేలా మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని ఆదేశించారు. నియోజకవర్గంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న దృష్ట్యా, పాత సబ్‌స్టేషన్ల పై భారం తగ్గించేందుకు కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణం అత్యవసరమని చర్చించారు. ఇందుకోసం ప్రతిపాదించిన స్థలాలు, నిధుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎపిసిపిడిసిఎల్ ఎస్.ఈ కట్టా వెంకటేశ్వర్లు, ట్రాన్స్ కో ఎస్.ఈ రాజగోపాల్ నాయుడు, ఈ.ఇ కిషోర్ కుమార్, కృష్ణారెడ్డి, డీఇఇ మేకల రవిశంకర్, ఎపిసిపిడిసిఎల్ ఈఈ నాగేశ్వరరావు, కన్స్ట్రక్షన్ డీ.ఇ.ఇ సత్యనారాయణ, కన్స్ట్రక్షన్ ఈఇ నాగేశ్వరరావు, కన్స్ట్రక్షన్ అసిస్టెంట్ ఈఈ రమేష్, గిద్దలూరు, కంభం డీఈలు శేషగిరిరావు, శ్రీనివాసరెడ్డి, ఎపిసిపిడిసిఎల్, ట్రాన్స్‌కో ఏఈలు పాల్గొన్నారు.



# ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

## సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కందుల హామీ

పొదిలి, మేజర్‌న్యూస్;స్థానిక తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమానికి మండల ప్రజల నుండి విశేష స్పందన లభించింది. తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు అర్జీదారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చి సమస్యల పరిష్కారానికి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి హామీ ఇచ్చారు. ఆయన స్వయంగా అర్జీదారుల వద్దకు వెళ్లి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇతర పౌర సేవలకు సంబంధించి అందిన దరఖాస్తులను పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు పారదర్శకంగా అందాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ ఎం.వి.కృష్ణారెడ్డి తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు. ప్రజా దర్బార్ సందర్భంగా వచ్చిన ప్రతి అర్జీని కంప్యూటరైజ్ చేసి, గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

# కిమ్స్ వైద్యునికి అరుదైన గుర్తింపు

## విశేష వైద్య సేవలకు జులైలో అవార్డును లండన్‌లో స్వీకరించనున్న డాక్టర్ శ్రీహరిరెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: కిమ్స్ వైద్యశాల వైద్యుడు శ్రీహరిరెడ్డికి అరుదైన గుర్తింపు లభించింది. ఆయన అందించిన విశేష సేవలను గుర్తిస్తూ ఈ ఏడాది జులై నెలలలో లండన్‌లో ప్రముఖుల చేతుల మీదగా అవార్డును అందుకోనున్నారు. వివరాల్లోకి వెళితే....తూము హరి రెడ్డి, చిన్నతనం నుండి పేద వ్యాధిగ్రస్థులు సేవ చేయాలని గవర్నమెంట్ స్కూల్‌లో తెలుగు మీడియంలో పట్టుదలగా చదివి 1992లో ఎంసెట్‌లో ఉమ్మడి రాష్ట్రంలో 20వ ర్యాంకు సంపాదించారు. ఉస్మానియా మెడికల్ కాలేజ్‌లో యంబిబిఎస్, అభ్యసించి, పై చదువుల కొరకు అమెరికా, జమైకా లాంటి దేశాలలో అనుభవం సంపాదించి, అత్యవసర సేవలలో యం.డి, పాండుచేరిలో అభ్యసించారు. కిమ్స్ హాస్పిటల్స్ ఒంగోలుకు గొప్ప గౌరవం, విశేష గుర్తింపు పొందిన ఘనత, మన మెడికల్ డైరెక్టర్ డా. టి. శ్రీహరి రెడ్డి, రాయల్ కాలేజ్ అఫ్ ఎమర్జెన్సీ మెడిసిన్, లండన్ నుండి ఎంఆర్‌సిఈఎం పూర్తి చేయడం ఎంతో గర్వకారణం. ప్రకాశం జిల్లాలో



తొలిసారిగా ఈ గౌరవ పురస్కారాన్ని సాధించిన వ్యక్తిగా డా. శ్రీహరి రెడ్డిని కిమ్స్ హాస్పిటల్స్ మేనేజ్మెంట్ హృదయ పూర్వకంగా అభినదిస్తుంది. ఈ అవార్డు 2026 జూలై నెలలో లండన్ లోని రాయల్ కాలేజ్ అఫ్ ఎమర్జెన్సీ మెడిసిన్ నుండి స్వికరించున్నునారు. ఈ సందర్బంగా కిమ్స్ హాస్పిటల్స్‌లో మెడికల్ డైరెక్టర్ గా పని చేస్తున్న డా. శ్రీహరి రెడ్డిని కిమ్స్ మానేజ్మెంట్ వారి అభినందిస్తున్నారు.

# 4న జిల్లాలో శాసనసభ అంచనాల కమిటీ పర్యటన

## – జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు –

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర శాసన సభ అంచనాల కమిటీ ఫిబ్రవరి నెల 4వ తేదీన జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు నేడొక ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి నెల 4వ తేదీన ఉదయం 8.00 గంటలకు నెల్లూరు నుండి రోడ్డు మార్గాన బయలుదేరి ఒంగోలుకు చేరుకొని ఉదయం 11-00 గంటలకు ఒంగోలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశమై 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల బడ్జెట్ అంచనాలపై సమీక్షిస్తారు. అనంతరం విజయవాడకు బయలుదేరి వెళతారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల



## తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నిజం

మొదటి పేజీ తరువాయి దుర్గమ్మ గుడిలో వెండి సింహాల బొమ్మలు మాయం కావడం వాటన్నింటిలో వైసిపి ప్రమేయం కచ్చితంగా ఉందని ఆరోపించారు. దేవుళ్లతో పెట్టుకున్నారు కాబట్టే గత ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితమైందని చురకలు అంటించారు. రామబాణం ధాటికి వైసిపి విలవిలలాడడం గత ఎన్నికల్లో చూసామని, అయినప్పటికీ జగన్మోహన్‌రెడ్డికి బుద్ధి మారలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహ ఇతర నేతలను వైసీపీ నేతలు విచక్షణరహితంగా విమర్శిస్తున్నారని, అలా మాట్లాడడానికి సిగ్గుందా అని సూటిగా ప్రశ్నించారు. తాము కూడా అలాగే మాట్లాడగలమని, కానీ తమకు సంస్కారం అడ్డువస్తోందని అన్నారు. ఇకనైనా నీచ రాజకీయాలు జగన్మోహన్ రెడ్డి మానుకోవాలని హెచ్చరించారు. తమ కార్యకర్తలను వదిలిపెడితే మీ సంగతి తెలుస్తారని, టిడిపి కార్యకర్తల కాలిగోటికి కూడా సరిపోరని మంత్రి వ్యాఖ్యానించారు.

### ఆలయాల అభివృద్ధికి చర్యలు

రాష్ట్రంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో 27 వేల ఆలయాలు ఉన్నాయని, వాటిలో పురాతన ఆలయాలను బాగు చేయించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ప్రకాశం జిల్లాలో 150 ఆలయాల పునర్నిర్మాణానికి 1.85 కోట్లు, కందుకూరు నియోజకవర్గంలో 32 ఆలయాల కోసం 33 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 5800 ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు ప్రతినెలా 10 వేల చొప్పున విడుదల చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

### వేగమైన అభివృద్ధి దిశగా కందుకూరు

ఇప్పటివరకు అత్యంత వెనుకబడిన జిల్లాగా ఉన్న ప్రకాశంలో కందుకూరు నియోజకవర్గం ఒకటని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో ఇక నుంచి వేగంగా అభివృద్ధి చెందే ప్రాంతంగా మారబోతుందని మంత్రి తెలిపారు. దాదాపు లక్ష కోట్లతో బిపిసిఎల్, 50 వేల కోట్లతో ఇండోసోల్ ప్రాజెక్ట్, ఇంకా పోర్టు కార్యకలాపాలు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. వాటి వల్ల భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు.

### మాలకొండపైకి రెండో ఘాట్ రోడ్డు

ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ దేవస్థానం కొండపైకి రెండో ఘాట్ రోడ్డు నిర్మాణం త్వరలోనే మొదలు కాబోతోందని మంత్రి ప్రకటించారు. ఇప్పటికే అందుకోసం ప్రతిపాదనలు తయారయ్యాయని, మరో మూడు నెలల్లో నిధులు కూడా మంజూరవుతాయని చెప్పారు. కొండపై కొలువైన లక్ష్మీ అమ్మవారి ఆలయం పైకప్పు శిథిలావస్థకు చేరిన విషయం మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా నిపుణులను రప్పించి, పాత ఆలయ రూపాన్ని ఏ మాత్రం మార్చకుండా త్వరలో స్లాబు పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. కందుకూరు పట్టణంలో అంకమ్మ తల్లి ఆలయం గురించి మంత్రి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరిక మేరకు దేవాలయం చుట్టూ షాపుల నిర్మాణానికి అనుమతినిచ్చామని చెప్పారు. కొత్తగా నిర్మించిన షాపుల ద్వారా ఏడాదికి 36 లక్షల ఆదాయం వస్తుందన్నారు. అలాగే అక్కడి పూజారులకు త్వరలో క్వార్టర్స్ నిర్మిస్తామని, అందుకోసం త్వరలో 40 లక్షలు మంజూరు చేస్తామని చెప్పారు. క్వార్టర్స్ నిర్మించగా మిగిలిన స్థలంలో షాపులు నిర్మించి ఆదాయం పెంచుతామన్నారు. అలాగే రాజగోపుర నిర్మాణానికి కూడా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, ప్రకాశం జిల్లా డెయిరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, చిలకపాటి మధుబాబు పోకూరి రాంబాబు చదలవాడ కొండయ్య, షేక్ రూబీ పాల్గొన్నారు.

## నేడు పంగులూరులో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటన

పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం పంగులూరు మండలంలో పర్యటించనున్నారని మంత్రి క్యాంపు కార్యాలయ బాధ్యులు తెలిపారు. ఉదయం 10:00 గంటలకు కోటపాడు లో పర్యటించనున్నారు. 10:30 గంటలకు ,ముప్పవరంలోని క్యాంపు కార్యాలయం లో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తారు అన్నారు. ఉదయం 11:30 గంటలకు చందలూరు గ్రామంలో పర్యటించ నున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయ బాధ్యులు తెలిపారు.

# క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

**మంత్రి డా.డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి**

**అట్టహాసంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు**

కొండేపి, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్‌తో ఏ ఒక్క విద్యార్థి చదువు ఆపకూడదని ఉన్నత చదువులు చదివి జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన 48వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయస్వామి మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వీరు ఇరువురు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్ మీడియట్ స్థాయి నుంచే ఉన్నత




ఉద్యోగ లక్ష్య సాధనే ధ్యేయంగా కష్టపడి చదవాలి. ఎంసెట్, ఎంబీబీఎస్‌తో పాటు డిల్లీ సెంట్రల్ యూనివర్సిటీలో కోర్సులకు వెళ్లే విద్యార్థులకు మంచి అవకాశాలు ఉంటాయన్నారు. ఇంటర్ తర్వాత ఉన్నత స్థాయి కోర్సులకు లెక్చరర్లు తగిన విధంగా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలన్నారు కళాశాలలో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలన్నారు లోకేశ్ విద్యాశాఖ మంత్రి కావటం విద్యార్థుల అదృష్టం అన్నారు పుస్తకాల నుంచి యూనిఫామ్ వరకు విద్యార్థులకు అందించే ప్రతి వస్తువును మంత్రి లోకేశ్ స్వయంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ సకాలంలో చెల్లిస్తున్నాం, కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాల్ని విద్యార్థులు, తల్లితండ్రులు నమ్మొద్దన్నారు విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు నాయడు స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు రాష్ట్రంలో ఎక్కడిక్కడ ఎంఎస్‌ఎంఈ పార్కులు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొర్రెపాటి రామయ్య చౌదరి, కళాశాల ప్రిన్సిపాల్ మామిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు వసంతరావు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో మార్పు రావాలి: జిల్లా ఎస్పీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల్లో మార్పు వచ్చినప్పుడే రోడ్డు ప్రమాదాలు ఖచ్చితంగా నివారించవచ్చని ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు అన్నారు. 37వ జాతీయ రహదారి భద్రత మహోత్సవాల్లో భాగంగా వివిధ కాలేజీ విద్యార్థులతో కలిసి జిల్లా పోలీసులు కార్యాలయం వద్ద జిల్లా ఎస్పీ రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రతిజ్ఞ చేయించి అక్కడ నుండి అద్దంకి బస్టాండ్ సెంటర్ వరకు పోలీసు అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి రోజు జిల్లా, రాష్ట్ర, దేశవ్యాప్తంగా రోడ్డు యాక్సిడెంట్ వలన చాలామంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. ఎంతో మంది కుటుంబాలలో కుటుంబ పెద్దలు, పిల్లలు మరణించటం చాలా బాధించతగ్గ విషయమన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ పట్ల అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ట్రాఫిక్ పట్ల ఎప్పుడూ ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉంటారో అప్పుడే రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చారు. తల్లిదండ్రులు మీపై ప్రేమతో వాహనాలు కొనిస్తారని, వాహనం నడుపుతున్న సమయంలో హెల్మెట్ పెట్టుకుని వాహనాలు నడిపితే ఎటైన ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలతో భయటపడవచ్చన్నారు. యువకులు ఉత్సాహంతో రోడ్డు పై వాహనాలు వేగంగా నడిపి యాక్సిడెంట్‌కు గురవుతున్నారని ఎస్పీ ఒకింత అవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనాలు నడుపుతున్న సమయంలో హెల్మెట్ ధరించాలని, అదేవిధంగా కారు డ్రైవ్ చేస్తున్న సమయంలో సీట్ బెల్ట్ ధరించాలని మీతోపాటు మరో పది మంది చెప్పాలని యువకులతో ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. ఇదిలా ఉంటే గత మూడు నెలల నుండి ప్రకాశం, మార్కాపురం జిల్లా వ్యాప్తంగా బ్లాక్ స్పాట్స్ గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాము. గ్రామ రోడ్డుల నుండి రాష్ట్ర, జాతీయ రోడ్డుపైకి వస్తున్న సమయంలో ఆ ప్రదేశంలో స్పీడ్ బ్రేకర్స్ తోపాటు మీర్రర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు భాధ్యతతో కూడిన పోరాటం లాగా చేస్తే రోడ్డు ప్రమాదాలు శాతం తగ్గించవచ్చన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు సేఫ్టీ వారియర్స్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పి ఆర్. శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ జగదీష్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, టూ టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ విజయ్ కృష్ణ, ఒంగోలు రూరల్ సీఐ ఎన్ శ్రీకాంత్ బాబు, ఆర్ ఐ రమణారెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.









## ఏసిబి అదుపులో దర్శి కమిషనర్

మొదటి పేజీ తరువాయి తర్వాత తెలియజేస్తామని ఏసిబి డిఎస్పీ రామకృష్ణుడు తెలిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన రామకృష్ణుడు మాట్లాడుతూ చట్ట ప్రకారం పని చేయాల్సిన పనికి అధికారులు లంచం అడిగినట్లయితే 1064 టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు తెలియజేయాలని కోరారు. తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

## దిండి గ్రామంలో పించన్లు పంపిణీ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని దిండి గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో నిజాంపట్నం మండల ఐ–టీడీపీ అధ్యక్షుడు పరిశా నాగ కిషోర్ పాల్గొని పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా పేద కుటుంబాలకు నెలనెలా ఆర్థిక స్థిరత్వం లభిస్తోందని, కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను సకాలంలో అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# సెయింట్ లూయిస్ డి మార్ట్ 353వ జన్మదినోత్సవ వేడుకలు






రేపల్లె, మేజర్‌న్యూస్: మౌంట్ ఫోర్ట్ సంస్థ వ్యవస్థాపకులు సెయింట్ లూయిస్ డి మార్ట్ చూపిన మార్గంలోని ప్రస్తుతం మౌంట్ ఫోర్ట్ పాఠశాల విద్యార్థులు నడుస్తున్నారని కళాశాల ప్రిన్సిపాల్ బ్రదర్ కిరణ్ కుమార్ అన్నారు శనివారం మౌంట్ ఫోర్ట్ సంస్థ వ్యవస్థాపకులు సెయింట్ లూయిస్ డి మార్ట్ 353వ జన్మదిన వేడుకలను మౌంట్ ఫోర్ట్ పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు. సమాజానికి సేవ చేయడంలో మిషనరీలు ముందుండేవారని అలాంటి వారిని జయంతి వర్ధంతి వేడుకలకు గుర్తు చేసుకుని విద్యార్థులకు వారు సమాజానికి చేసిన సేవ గురించి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు సేవాభావంలోను స్వచ్ఛంద సహాయ కార్యక్రమాల్లో ముందంజలో ఉంటారు అని నిరూపించే విధంగా మన రేపల్లె ప్రాంతంలోని ఐదో వార్డు నందు గల అనాథ శరణాలయంను సందర్శించి ఒక్కరోజు భోజనము అందించి వారికి కావలసిన బెడ్ షీట్లు, వస్త్రాలు వారికి ఉపయోగకరమైన ఇన్వర్టర్ బ్యాటరీని అందించి వారి యొక్క సేవ గుణాన్ని చాటుకున్నారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు మౌంట్ ఫోర్ట్ జీవిత చరిత్రను నాటిక రూపంలో ప్రదర్శించి, వారి యొక్క సేవా గుణాన్ని, మౌంట్ ఫోర్ట్ దేశ విదేశాల యందు స్థాపించిన అనేక రకాల స్వచ్ఛంద సేవా సంస్థలు, వాటి ద్వారా లబ్ధి పొందుతున్న వారిని గురించి ఎంతో వివరంగా అందరికీ తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## గూడపాటి వెంకటేశ్వర్లుకు ఘన నివాళులు

రేపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు(జి ఎస్ )తండ్రి కీర్తిశేషులు గూడపాటి వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి సందర్భంగా శనివారం వీరవల్లి కోటయ్య పంక్షన్ హాలులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు, రాష్ట్ర బీసీ సంఘ అధ్యక్షులు కేసన శంకర్రావు, రాజకీయ నాయకులు అభిమానులు ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు.



## పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బిఎన్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడులో శనివారం ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ లబ్ధిదారులకు ఇంటింటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. స్థానిక ఎస్టీ కాలనీలో ప్రజలు తమ సమస్యలపై ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు వివరించారు. సమస్యలు పరిష్కారానికి తదుపరి ఎమ్మెల్యే విజయ్ కుమార్ అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి.సురేష్ బాబు, తహసిల్దార్ ఎస్.ఎల్.నారాయణ రెడ్డి మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, బాపట్ల పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, వెలుగు ఏపిఎం టి.బాబురావు, మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తన్నీరు శ్రీనివాసరావు, ఎంపీపీ బుడంగుంట విజయ, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్ బాబు, చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ దుంపా సుబ్బారెడ్డి, ఆలయాల డైరెక్టర్లు మనుబోతు బ్రహ్మయ్య, కొత్తపల్లి పద్మావతి, మద్దిరాల శ్రీనివాసరావు, నియోజవర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు మంగళ పూడి ఆదిత్య, డిప్యూటీ ఎంపీడీవోలు. అరుణ కుమారి, రవికుమార్‌లు, మండల ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ బి. మధుసూదన్ రావు, ఏపీవో. వాసంతి, పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసులు, టిడిపి నాయకులు షేక్ నాయబ్ రసూల్, బొడ్డపాటి చంద్రశేఖర్, మద్దిరాల సుబ్బారావు, టి.మాధవరావు, నల్లగట్ల సుబ్బారావు దావులూరి అనీలు, పాతూరి రాంబాబు, పల్లపోతు సాయి చరణ్, మట్టా పోలిశెట్టి, ఎన్.ఝాన్సీ, సచివాలయ ప్రతినిధులు సుభాషిని, గీతా మాధవి, సావిత్రి, వైష్ణవి, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెలా పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీని ఒకరోజు ముందుగా శనివారం మండలంలో కోలాహలంగా లబ్ధిదారులకు పింఛను నగదు ప్రజాప్రతినిధులు నాయకులు సచివాలయ సిబ్బంది అందజేశారు. ఈసందర్భంగా మండలంలోని ఏ.కొత్తపల్లిలో సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల, అంబవరంలో భైరవకోన మాజీచైర్మన్ గుంటిమడుగు వెంకట రామరాజు, రేగులచెలకలో సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య, చెర్లోపల్లెలో సర్పంచ్ కామన బోయిన రమణమ్మ వెంకటస్వామి,సిఎస్ పురంలో సర్పంచ్ శ్రీరాంపద్మావతి, వెంగనగుంటలో సర్పంచ్ మద్దిశెట్టి శైలజ నరసింహ ఆధ్వర్యంలో అదేవిధంగా ఇతర గ్రామాల్లో ఆయా గ్రామాల టిడిపి కూటమి నాయకులు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు, సచివాలయం సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నేడు కొండ గురునాథంస్వామి తిరునాళ్లు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా నూజెండ్ల మండలంలో గల రవ్వవరం గ్రామంలో ఆదివారం కొండ గురునాథ స్వామి తిరునాళ్ల జరగనుంది. కమ్మవారిపాలెం టిడిపి ఆధ్వర్యంలో ప్రభన ఏర్పాటు చేశారు. కొండ గురునాథ స్వామి తిరునాళ్ల నిధిలోనే గత పది రోజులు నుండి ప్రభ కట్టే ఏర్పాటల్లో యువత నిమగ్నమయ్యారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులుతో పాటు నూజెండ్ల మండలంలోని టిడిపి నాయకులు యువత ఆధ్వర్యంలో రెండు భారీ క్రేన్లు నాలుగు జెసిబిలు సాయంతో తెలుగుతమ్ముళ్లు పగ్గాలు పట్టు కోగా ప్రభను లేపారు. తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంతో చేదుకోకుండ గురవయ్య ఆదుకో కొండ గురవయ్య నినాదాలతో ప్రభల మోగుళ్ళను పట్టుకొని పైకి లేపారు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ ప్రక్రియ కొనసాగింది.

## ఆయుర్వేద వైద్యశాల నిర్మాణానికి శంకుస్థాపన



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: సంతనూతలపాడులో రూ.30 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మండల ఆయుర్వేద హాస్పిటల్‌కు శనివారం సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. నేషనల్ ఆయుష్ మిషన్, శాప్ శాఖల ఆధ్వర్యంలో 2025.26 ఆర్థిక సంవత్సరానికి ఈ ఆయుర్వేద హాస్పిటల్‌కు 30 లక్షల రూపాయలను కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖ జోన్ 3 ప్రాంతీయ ఉపసంచాలకులు జి.పద్మజాతి, మండల ఆయుర్వేద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఏ.కరుణాకర్ రావు, ఏ.పి.ఎం.ఎస్.ఐ.డి.సి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.వెంకటరత్నం, అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేష్, ఎంపీడీవో డి.సురేష్ బాబు, తహసిల్దార్ ఎస్.ఎల్.నారాయణ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తన్నీరు శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, ఎంపీపీ బుడంగుంట విజయ, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్, వెలుగు ఏపిఎం టి.బాబురావు, స్థానిక పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసులు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్ బాబు, నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు మంగలపూడి ఆదిత్య, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల తెలుగు యువత మాజీ ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.




## పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక

నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉత్సాహ భరిత వాతావరణంలో వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీమన్నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బి .నరసింహారావు, ఉపా ధ్యాయులు, పాఠశాలసిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకు న్నాయి. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు వీడ్కోల వేడుకను కూడా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత చదు వులు చదివి జీవితంలో విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గురువులపై కృతజ్ఞత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## శనీశ్వర ఆలయంలో శని త్రయోదశి వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నరసింగోలు గ్రామంలో వేంచేసి ఉన్న రామలింగ రూప శనీశ్వర ఆలయంలో ఆలయ అర్చకులు రామయ్య ఆధ్వర్యంలో శని త్రయోదశి వేడుకలు చేపట్టారు. దంపతులు హోమాలు, అభిషే కా లు, నవగ్రహ చుట్టూ ప్రద`క్షిణ అనంతరం శివాలయంలో పూజా కార్యక్రమాలు చేపట్టి వచ్చిన భోజన సదు పాయం కూడా చేపట్టినట్టు అర్చకులు రామయ్య తెలిపారు.

## శ్రీనిధి ద్వారా మహిళలకు రూ.78 లక్షల చెక్కుల పంపిణీ



కారంచేడు, మేజర్‌న్యూస్: మహిళల ఆర్థిక స్వావలంబనే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. కారంచేడు మండలంలోని కొడవలివారిపాలెం, స్వర్ణపాలెం, కేశవరపాడు గ్రామాలకు చెందిన మహిళలకు శ్రీనిధి పథకం ద్వారా మంజూరైన రూ.78 లక్షల విలువైన రుణ చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోంద న్నారు. చిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమా లు, కుటుంబ ఆర్థిక బలోపేతానికి శ్రీనిధి పథకం ఎంతో ఉపయోగపడుతోందని తెలి పారు. గ్రామీణ మహిళల కష్టాన్ని గుర్తించి వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో మహిళా సంక్షేమం, స్వయం ఉపాధికి కొత్త ఊపిరి పోస్తున్నారని ప్రశంసించారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబాల అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నేడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్యటన

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదివారం ఇంకొల్లు, పర్చూరు మండలాల్లో పర్యటించనున్నారు.మధ్యాహ్నం 2 గంటలకు ఇంకొల్లు మండలం గొల్లపాలెం గ్రామంలో పర్యటిస్తారు. మధ్యాహ్నం 3గంటలకు పర్చూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో అదనపు గదులు ప్రారంభోత్సవం. మధ్యాహ్నం 3:30 గంటలకు పర్చూరు పంచాయతీ కార్యాలయంలోని మండల పరిధిలోని పంచాయతీలకు స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా 30 ట్రై రిక్షాలు పంపిణీ. పర్చూరు పంచాయతీ కార్యాలయంలో సాయంత్రం 4గంటలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ. సాయంత్రం 4.30 గంటలకుఅద్దంకి నాంచారమ్మ కళ్యాణ మండపంలో గోపుత్ర ప్రకృతి రైతు సదస్సు కు ముఖ్యఅతిథిగా హాజరై రైతులను సన్మానిస్తారు. సాయంత్రం 5 గంటలకు బోడవాడ గ్రామంలో సీసీ రోడ్స్ & డ్రైన్స్ ప్రారంభోత్సవం, సాయంత్రం 5:30 గంటలకు బోడవాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ. 6 గంటలకు బోడవాడ గ్రామ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమాలలో పాల్గొంటారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల





# విద్య, వైద్యంతో పాటు వనం ముఖ్యం

**'మియావాకీ' ఫారెస్ట్ ప్రాజెక్టు ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ఎమ్మెల్యే ఇంటూరి, ఎమ్మెల్సీ బీద**

కందుకూరు, మేజర్‌న్యూస్: విద్య, వైద్యంతో పాటు వనం కూడా నేడు ప్రతి ఒక్కరికీ అవసరమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ఈ దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు స్వచ్ఛంద సంస్థలు కూడా సహకారం అందించడం హర్షనీయమన్నారు. శనివారం కందుకూరులోని టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో రెండు ఎకరాల విస్తీర్ణంలో, స్కంధపురి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న 'మియావాకీ' ఫారెస్ట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, కలెక్టర్ పి.రాజాబాబు, సబ్ కలెక్టర్ హిమవంశీ, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, మున్సిపల్ కమిషనర్ అనూషలతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నగరవనాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 50 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ ప్రాంగణంలో మరిన్ని విద్యాసంస్థలు, నగర వనాలు రావలసిన అవసరం ఉందన్నారు. సామాజిక స్పృహతో, ముందు చూపుతో ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంపీ మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రంలో అటవీ విస్తీర్ణాన్ని 50 శాతానికి పెంచే లక్ష్యంతో ప్రభుత్వ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ లక్ష్యసాధనలో ఇలాంటి నగర వనాలు కూడా ఎంతగానో దోహదపడతాయన్నారు. మన చుట్టూ పచ్చదనం ఉండే లక్ష్యంతో అందరూ తమ వంతు బాధ్యత నిర్వహించాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించే స్వచ్ఛంద సంస్థలకు వ్యక్తిగతంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆక్సిజన్ కొనుక్కునే పరిస్థితి రాకూడదన్నారు. భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించే క్రమంలో ప్రభుత్వానికి స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా తోడుగా నిలవాలని కోరారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ విద్యాభ్యాసంతో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవడంపైనా బాల్యదశ నుంచే ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలన్నారు. నేడు నాటే ఈ మొక్కలు 30 ఏళ్లలో మహా వనంగా మారి భావితరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి సాధనలో ఇలాంటి నగరవనాలు ఎంతో కీలకం అన్నారు. దివి శివరాం మాట్లాడుతూ అభివృద్ధితో పాటు ఇలాంటి నగర వనాల ద్వారా పర్యావరణాన్ని కూడా కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్కందపురి సేవా సమితి చైర్మన్ పువ్వాడ మౌనిక, కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### పెన్షన్ల పంపిణీ

ముందుగా ఎస్టీ కాలనీలో పెన్షన్ల పంపిణీలో మంత్రి, ఎంపి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, కలెక్టర్, సబ్ కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నుంచి టిడ్కో ఇళ్ల వద్దకు, ఏకలవ్య నగర్ లో రూ.86.50 లక్షలతో కల్వర్టులు, సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

# పేదల కళ్లలో ఆనందం కూటమి లక్ష్యం

**ఒంగోలులో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల**

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదల కళ్లలో ఆనందం చూడాలన్న తపనతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, అందులో భాగంగా ప్రతి నెల ఒకటో తేదిన క్రమ తప్పకుండా పింఛన్‌లు ఇస్తుందని, ఒకటో తేది ఆదివారం వస్తే ఒక రోజు ముందుగానే పేదల చేతికి పింఛన్‌ల సొమ్ము అందిస్తోందని స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు తెలిపారు. శనివారం ఒంగోలు నగరంలోని 21వ డివిజన్ ధారావారి తోటలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పింఛన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన లబ్ధిదారులకు అందించి ప్రారంభించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. పింఛన్‌ల పంపిణీలో ఎలాంటి లోటు లేకుండా ప్రతినెలా ఇంటికి తెచ్చి ఇస్తున్నారని, తమకు చాలా ఆనందంగా ఉందని లబ్ధిదారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పింపిణీ చేసేందుకు 1వతేదిన ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందుగా పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. తుఫాన్ వచ్చినా కూడా ఒకటో తారీకు లోపు పింఛన్లు ఇవ్వాలనేది సీఎం చంద్రబాబు నాయుడు గారి ఆలోచన అని వివరించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పింఛన్ల కోసం ఏడాదికి రూ.32.5 వేల కోట్లు పేదలకు ఖర్చు చేస్తున్నాం అని తెలిపారు. పేదల కళ్ళలో ఆనందం చూడాలన్నదే కూటమి ప్రభుత్వం ఆశయం అని చెప్పారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ వడ్డెర



డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరరావు , ఒడా చైర్మన్ షేక్ రియాజ్ , ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత , నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# ప్రతి ఇంటికి ప్రగతి, సంక్షేమమే లక్ష్యం

**రూ.3.86 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**కొడవలివారిపాలెంలో రూ 3.25 కోట్లతో అభివృద్ధి పనులు**

**కేశవరప్పాడులో రూ.29 ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన**

**స్వర్ణపాలెంలో 20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ**

**అడుగున ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం**

కారంచేడు, మేజర్‌న్యూస్: ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా సీఎం చంద్రబాబు ముందుచూపుతో రాష్ట్ర పునర్నిర్మాణానికి బలమైన పునాది వేస్తున్నారని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. శనివారం కారంచేడు మండలంలోని కొడవలివారిపాలెం, కేశవరప్పాడు, స్వర్ణపాలెం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమి పూజలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యేకు ప్రజలు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రజల సంక్షేమాన్ని ప్రభుత్వం ఎప్పుడూ విస్మరించలేదని, మొదటి తేదీకి ముందురోజే పెన్షన్లను అందజేయడం జరుగుతుందన్నారు.గ త వైసీపీ పాలన ఐదేళ్లు రాష్ట్రాన్ని అభివృద్ధి నుంచి వెనక్కి నెట్టిందని విమర్శించారు. జగన్ అహంకారపూరిత పాలనతో వ్యవస్థలు క్షీణించాయని, అభివృద్ధి పనులు నిలిచిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. కొడవలివారిపాలెంలో రూ.3.25 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, 2.25 కోట్లతో ఆర్‌అండ్‌బి రహదారికి శంకుస్థాప, రూ. 70 లక్షలతో జలమిషన్ పనులకు శంకుస్థాపన చేశారు. మరో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు

కేశవరప్పాడు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా రూ.29 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మరో 12 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. స్వర్ణపాలెంలో రవాణా సౌకర్యాల మెరుగుదలకు రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. 13 మంది లబ్ధిదారులకు రూ.7.95 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఇంకొల్లుకు చెందిన కరణం హరిబాబు రూ.5 లక్షల చెక్కును ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు. మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, సీడ్ కార్పొరేషన్ అథారిటీ డైరెక్టర్ మాలంపాటి సత్యనారాయణ, ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ శ్రీహరి, నూర్‌భాషా కార్పొరేషన్ డైరెక్టర్ హుస్సేన్, నాయకులు సురేంద్రబాబు, పూర్ణయ్య, వాసు, దిలీప్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ మంజూరు: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో పని చేస్తున్న అర్హులైన పాత్రికేయులకు నిబంధనల మేరకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ పి.రాజాబాబు చెప్పారు. కలెక్టరేట్లో శనివారం ఆయన అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశం జరిగింది. అక్రిడేషన్ల మంజూరు కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 84లోని నిబంధనలను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఏ.రమేష్ ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు వివరించారు. ఈ నేపథ్యంలో అర్హత కలిగిన 290 మంది పాత్రి



కేయులకు తొలి విడతలో అక్రిడేషన్లు మంజూరు చేయాలని కమిటీ నిర్ణయించింది. ప్రకాశం నుంచి వేరుపడి నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పడడం, అదే విధంగా కందుకూరు, అద్దంకి జిల్లాలో విలీనం కావడం మ్యాపింగ్ కాలేదు. దీనిపై ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో స్పష్టత వచ్చాక మిగిలిన దరఖాస్తులను తదుపరి సమావేశంలో పరిశీలించేందుకు కమిటీ సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన పాత్రికేయులు ఎన్.వి.రమణ, జి.నాగేశ్వరరావు, ఎం.వెంకట రమణ, మేకపాటి మాల్యాద్రి, ఎ.సుబ్బారావు, సి.ఆనంద్ బాబు, బి.వెంకట్రావు, సిహెచ్.సుధాకర్, సి. మల్లికార్జున, కె.శ్రీనివాసులు, బి.రవికృష్ణ ప్రసాద్, ఎన్.జనార్ధన్, డి.ఎం.హెచ్.ఓ. వెంకటేశ్వర్లు, కార్మిక శాఖ సహాయ కమీషనర్ దుర్గ భవాని, హౌసింగ్ పి.డి. శ్రీనివాసప్రసాద్, ఆర్.టి.సి. పర్సనల్ ఆఫీసర్ ఓ.శ్రీనివాసులు, డివిజనల్ పి.ఆర్.వో దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం, సంక్షేమం కూటమి లక్ష్యం: అనగాని



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో అనారోగ్య కారణాలతో బాధపడుతున్న 21 మంది లబ్ధిదారులకు 47 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ పేదల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని అన్నారు. రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యం కోసం అప్పుల పాలవ్వకూడదనే ధ్యేయంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిది ద్వార వైద్య ఖర్చులకు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తుందన్నారు. అనారోగ్యం కారణాలతో, ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వేగవంతంగా, పారదర్శకంగా ప్రజలకు అందించాలన్న సీఎం చంద్రబాబు నాయుడు సూచనలకు అనుగుణంగా నియోజకవర్గ ప్రజల వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కుటుంభంలో ఒకరు అనారోగ్యం పాలైతే, కుటుంభం మొత్తం కలత చెందుతుందని చెప్పారు. రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజలు వైద్య ఖర్చుల నిమిత్తం అప్పులు పాలు కాకూడదన్న సీఎం చంద్రబాబు ఆలోచన మేరకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎల్వోసీలు నిరంతరం అందజేస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు రక్షణ కల్పించడం మా బాధ్యతని పేర్కొన్నారు. చెక్కులు పంపిణీ చేసిన వారిలో మంత్రి సోదరులు శివప్రసాద్, నియోజకవర్గ పొలిటికల్ మేనేజర్ పూషాడపు కుమార స్వామి, చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు,టిడిపి పట్టణ అధ్యక్షులు మేక రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మిర్చి పంటలో సస్యరక్షణపై అవగాహన

చీరాల మేజర్‌న్యూస్: బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్స్ మరియు విద్యార్థులు కావూరి వారిపాలెం పంచాయతీలోని మిర్చి పంట పొలాన్ని పరిశీలించారు. రైతులకు పంట రక్షణ, సస్యరక్షణ మార్గాలు, ఏ విధమైన రసాయనాలు వాడాలో అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల వైయస్సార్ రైతు విభాగ అధ్యక్షులు కావూరి రమణారెడ్డి స్థానిక రైతులు కూడా పాల్గొన్నారు. ప్రొఫెసర్స్ మరియు విద్యార్థులు రైతులతో ప్రత్యక్షంగా చర్చలు నిర్వహించి, పంటలను కాపాడుకునే సలహాలు, సస్యరక్షణ పద్ధతులు వివరించారు. రైతులు వ్యవసాయ నిపుణుల నుండి ప్రత్యక్ష సూచనలు పొందడం ద్వారా మిర్చి పంట ఉత్పత్తి మెరుగుపడతుందని, పంట రక్షణలో సహకారం కలిగినందుకు సంతృప్తి వ్యక్తం చేశారు.



## గనులు, భూగర్భ శాస్త్ర అసిస్టెంట్ డైరెక్టర్‌గా జి.శ్రీనివాస్

సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల జిల్లాకు నూతన జిల్లా గనులు & భూగర్భ శాస్త్ర అసిస్టెంట్ డైరెక్టర్‌గా జి. శ్రీనివాస్ నియమితులయ్యారు. ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా గనులు మరియు భూగర్భ శాస్త్ర కార్యాలయంలో అసిస్టెంట్ జియాలజిస్ట్‌గా పనిచేస్తున్న ఆయన పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జి. శ్రీనివాస్ బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అభివృద్ధితో పాటు ఖనిజ వనరుల సంరక్షణ, అక్రమ తవ్వకాల నియంత్రణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జి. శ్రీనివాస్ బాపట్లలోని డిఎం&జిఓ కార్యాలయంలో విధులు చేపట్టారు.

## 12న ఆశావర్కర్ల సమ్మెను జయప్రదం చేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: సిఐటియు బాపట్ల జిల్లా కార్యాలయంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా సమావేశం ఆదివారం నిర్వహించారు, ఈ సమావేశంలో ఆశావర్కర్స్ యూనియన్ బాపట్ల జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేశ్వరమ్మ,అధ్యక్షురాలు డి. ధనలక్ష్మి లు మాట్లాడుతూ కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,గత 20 సంవత్సరాలుగా పేదప్రజలకు ఆశావర్కర్లు ఆరోగ్యసేవలు అందిస్తున్నారు.ప్రభుత్వం వీరిసేవలను గుర్తించి కనీసవేతనం 26,000 అమలుచేయాలి,అన్ని రకాల సెలవులు ఇవ్వాలి,దహన సంస్కారాల ఖర్చులు ఇవ్వాలి,కొత్త నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలి,సంక్షేమ పథకాలు అమలుచెయ్యాలి,ఆరోగ్య రంగానికి జిడిపిలో 6% నిధులు కేటాయించాలి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ, అమ్మకాన్ని ఆపాలి,ప్రజా సంపదను కాపాడాలి,10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి,ఎఎన్ఎం,జిఎన్ఎన్ఎం శిక్షణ పొందిన ఆశాలకు పర్మినెంట్ పోస్టుల భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలి అనే డిమాండ్స్‌తో జరుగుతున్న ఫిబ్రవరి 12వ తారీకు సమ్మెను ఆశా వర్కర్లందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో ఆశవర్కర్స్ యూనియన్ బాపట్ల జిల్లా గౌరవ అధ్యక్షులు సిఐటియు జిల్లా కోశాధికారి సిహెచ్. మణిలాల్,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఎన్. దేవకుమారి, కృష్ణవేణి, లత,కోటమ్మ వాణితదితరులు పాల్గొన్నారు.



## ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ

మార్టూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ఆదేశానుసారం ఒకరోజు ముందుగానే రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మార్టూరు రామ్ నగర్ కాలనీలో కామినేని జనార్ధన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్టూరు టిడిపి నాయకులు కామినేని జనార్ధన్, మార్టూరు పట్టణ అధ్యక్షుడు శివ నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు ఏఎన్ఎం శారద, ఆశ కార్యకర్త రజిని, మందపాటి అంజయ్య, వార్డు 20వ నెంబర్ గొట్టిపాటి వెంకట్రావు, వార్డు నెంబర్ మరియు ఏఎన్ఎం, ఆశ, కార్యకర్తలతో తో కలిసి పింఛన్లు మొత్తాన్ని అర్హులకు ఇంటింటికి వెళ్లి అందజేశారు.

## మాజీ సైనికులకు న్యాయ అవగాహన సదస్సు




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి కె శ్యాం బాబు సూచనలు సలహాల మేరకు బాపట్ల లో మాజీ సైనికుల కుటుంబ సభ్యుల కోసం శనివారం ఏర్పాటు చేయబడిన న్యాయ అవగాహన సదస్సు జయప్రదం అయిందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివ రావు తెలియ జేశారు. న్యాయ అవగాహన సదస్సులో సీనియర్ న్యాయవాదులు భీమా లీలా కృష్ణ, కంచర్ల రవిబాబు,ఊట్ల రామారావు లు న్యాయ పరమైన పలు అంశాలపై సుదీర్ఘంగా అవగాహన కల్పించటం సంతోష దాయకం అని రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు కొనియాడారు. జిల్లా జడ్జి కె శ్యాం బాబు న్యాయ అవగాహన సదస్సులో సీనియర్ న్యాయ వాదులు మాజీ సైనికులు ఎదుర్కొంటున్న పలు రకాల సమ స్యల గురించి క్షుణ్ణంగా తెలుసుకొని పరిష్కా రాల దిశగా అవగాహన కల్పించారు. కోర్టు సిబ్బంది చక్రవర్తి, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, జనరల్ సెక్రెటరీ షేక్ మొయి టనుద్దీన్, జాయింట్ సెక్రెటరీ పీటా సారధి, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ షేక్ నిజాముద్దీన్, బాపట్ల జిల్లా లోని వివిధ ప్రాంతాల మాజీ సైనికులు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ పూడికతీత పరిశీలించిన కమిషనర్

బాపట్ల, మేజర్‌న్యూస్: శాసనసభ్యులువేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలోని 14వ వార్డులో త్రవ్వకాలువ ప్రధాన డ్రెయినేజీ యంత్రాల ద్వారా జరుగుచున్న పూడిక తీత పనులను కమిషనర్ శనివారం స్వయంగా పరిశీలించారు. డ్రెయినేజీలలో పేరుకుపోయిన మట్టి, చెత్తను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులకు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట అదనపు యంత్రాలు వినియోగించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పట్టణ పరిశుభ్రత, ప్రజారోగ్యం దృష్ట్యా డ్రెయినేజీ శుభ్రత పనులు నిరంతరంగా కొనసాగించాలని ఎమ్మెల్యే సూచించినట్లు కమిషనర్ తెలిపారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో టీడీపీ నాయకులు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రభుత్వ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు, బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశం మేరకు శనివారం బాపట్ల 20వ వార్డు భీమావారి పాలెం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ఉదయం 6.30 గంటల నుండి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందజేస్తున్న తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గోపీ కృష్ణ, బాపట్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, 20వార్డు అధ్యక్షులు జిట్టా శ్రీనివాసరావు, వార్డు ప్రధాన కార్యదర్శి అందెల మల్లేశ్వరరావు (మల్లి) వార్డు సభ్యులు కోళ్ళపూడి సీతారామాంజనేయ ప్రసాదు (బుల్లిబాబు), కావటి బాజీ సత్యేంద్ర, బొమ్మిశెట్టి శివరామకృష్ణ, గరిగంటి సుబ్రహ్మణ్యం, నాళం వేణుగోపాల్ మరియు సచివాలయ సిబ్బంది సుధీర్, వెల్ఫేర్ జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రతి నెల ఒకటవ తేదీన కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పథకంలో భాగంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదే శాల మేరకు వారి సోదరులు శివప్ర సాద్ పిలుపుతో శనివారం నిజాం పట్నం పంచాయతీ పరిధిలోని కార్య దర్శి మోడీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఇంటింటికి తిరిగి పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా సుబ్బ య్య మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందుగానే వృద్ధులకు, దివ్యాంగులకు, తదితర లబ్ధిదారు లకు పెన్షన్లు అందించడం ప్రజల సంక్షేమంపట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. కా ర్యక్రమంలో కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, నిజాం ట పట్నం టౌన్ పార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబు, కీర్తి శ్రీను, నర్రా సుందరయ్య, సునీల్ పార్క్ మేస్త్రి, నాగేంద్రం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## తహసీల్దార్ షలీమాకు బీసీ నాయకుల సన్మానం

బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల తాసిల్దార్ షలీమాకు బీసీ సంఘ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధత, కనబరిచి పలువురి ప్రశంసలను అందుకుని బాపట్ల ఉత్తమ తహసిల్దార్ గా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగ ప్రశంస పత్రం అందుకున్న షలీమా బీసీ మహిళ కావడం బీసీలందరికి గర్వంగా ఉందని పలువురు బిసి సంఘ నాయకులు తెలిపారు .

# సుదీర్ఘకాలం సేవలందించిన వారిని పోలీసు శాఖ మరువలేదు: ఎస్పీ

**సూర్యప్రతినిధి, బాపట్ల**



బాపట్ల జిల్లా పోలీసుల శాఖలో సుదీర్ఘ కాలం సేవలందించిన వారిస ఏవలు మరువలేనివని బాపట్ల ఎస్పీ బి.ఉమామహేశ్వర్ కొనియాడారు. అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) జి.రామాంజనేయులు, ఏఆర్ డీఎస్పీ పి.విజయ సారథి, ఏఎస్ఐ పి. సత్యనారాయణమూర్తి ల గౌరవార్థం స్థానిక ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను మరియు వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ విధుల్లో ఎదురయ్యే సవాళ్లను, ఒత్తిడిని అధిగమించి విజయవంతంగా పదవీ విరమణ చేయడం గొప్ప విషయమని కొనియా డారు. అడిషనల్ ఎస్పీ జి. రామాంజనేయులు గారు 1989లో సబ్-ఇన్స్పెక్టర్‌గా చేరి 37 ఏళ్ల పాటు అంకితభావంతో పనిచేశారని పేర్కొన్నారు. 1983లో కానిస్టేబుల్‌గా ప్రస్థానాన్ని ప్రారంభించి, 1992లో ఆర్.ఎస్.ఐ గా నియమితులై సుమారు 42 ఏళ్ల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించిన ఏఆర్ డీఎస్పీ పి. విజయ సారథి విభిన్న విభాగాల్లో తనదైన ముద్ర వేసి సేవా పథకం, ఉత్తమ సేవా పథకం పొందడంతోపాటు 200లకు పైగా రివార్డులు పొందడం గర్వకారణమని ప్రశంసించారు. వీరితో పాటు 35 సంవత్సరాలు నిబద్ధతతో పనిచేసిన అమర్తలూరు ఏఎస్ఐ పి. సత్యనారాయణమూర్తి సేవలను ఎస్పీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. సుదీర్ఘ కాలంపాటు పోలీస్ శాఖకు విశేష శేవలు అందించడం వెనుక కుటుంబసభ్యుల సహకారం ఎంతో ఉంటుందన్నారు. కార్యక్రమంలో చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్, సిసిఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, జిల్లాలోని సీఐలు, ఆర్ఐలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.



## కనులవిందుగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం

బాపట్ల, మేజర్‌న్యూస్: శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా శనివారం శ్రీ శ్రీనివాస సేవా సమితి త్యాగరాయనగర్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నిత్య కళ్యాణం మహోత్సవంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కనుల విందుగా జరిగింది. సుమారు 40 మంది దంపతుల ఆధ్వర్యంలో వైభవ్వేతముగా కళ్యాణం తలంబ్రాల సందడి ఎదురు కోలా విశ్రాంతి సేవ, శాంతి హోమం జరిగింది. ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత స్వామి వారి గరుడోత్సవం జరుగుతుందని అర్చక స్వాములు రమేష్, శ్రీనివాస సేవాసమితి వారు తెలియజేశారు.



## తిరుపతి లడ్డులో కూటమి పార్టీ అసత్య ప్రచారాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి నేతలు చేసిన నీచమైన విష ప్రచారం పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన ఛార్జ్ షీట్‌లో స్పష్టం చేయడం జరిగింది. కోర్టులో నిజాలు తెలిసినప్పటికీ ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నారు అని బాపట్ల వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. శనివారం బాపట్ల భావన్నారాయణ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి, కలియుగ దైవం శ్రీ వెంటేశ్వర స్వామి వారు కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ, దేవాలయం వెలుపల మీడియా సమావేశం ద్వారా వాస్తవాలను ప్రజలకు తెలియజేసిన మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల వైఎస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి, ఆయన వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణ రెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, బాపట్ల ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి నక్కా వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ కర్తవ్యం

రేపల్లె, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు సంక్షేమ రథసారధిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అందించి ప్రజలకు ఎంతగానో తోడుగా ఉంటున్నారని ఇసుకపల్లి ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్ కనగాల వెంకటేశ్వరరావు (బాపయ్య) అన్నారు శనివారం మండల పరిధిలోని కనగాలవారిపాలెం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు వేకువజామునే ఇంటింటికి తిరిగి అందజేశారు ఈ సందర్భంగా చైర్మన్ బాపయ్య మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ దేశంలోనే ఉత్తమ నియోజకవర్గంగా రేపల్లె ను ఉంచాలని నిరంతరం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆయన సోదరులు అనగాని శివప్రసాద్ లు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.

## కొల్లూరులో ఉచిత మెగా వైద్యశిబిరం



కొల్లూరు,మేజర్‌న్యూస్: కీర్తిశేషుల కనగాల.సుబ్బారావు మరియు గుమ్మడి సుబ్బారావు జ్ఞాపకార్థం కిమ్స్ శిఖర ఆస్పటల్,గుంటూరు వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శాసనసభ్యులు వేమూరు నియోజకవర్గ నక్కా ఆనందబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గొ రిటిపాటి.పూర్ణ కుమారి మరియు కొల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఈకార్యక్రమాల్లో పాల్గొన్నారు, ఈఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది,సుమారు 400 మంది తమ ఆరోగ్య సమస్యలను మెడికల్ క్యాంపు నందు పరీక్షించుకున్నారు వారిలో 300 మంది ఎకో టెస్టు ఈసీజీ మరియు కొలెస్ట్రాల్ టెస్టులను చేయించుకొని వారి సమస్యలను నయమయ్యే విధంగా డాక్టర్ల డాక్టర్ల ద్వారా మందులు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనకాల మధుసూదన్ ప్రసాద్ మరియు గుమ్మడి సాంబశివరావు, పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం శనివారం తెల్లవారుజామునే మున్సిపల్ కమిషనర్ రఘునందన్ రెడ్డి పంపిణీ చేశారు. సందర్భంగా కమిషనర్ ధరివాద కొత్తపాలెం, బెస్తపాలెం, దగ్గుమల్లి వారి పాలెం స్వయంగా పెన్షన్ పంపిణీ పరిశీలించారు. వృద్ధులు వికలాంగులు వితంతువులు ఇతర అర్హులైన లబ్ధిదారులకు సమయానికి అందేలా అధికారులు సిబ్బందితో కలిసిసమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నూరు శాతం పెన్షన్ పంపిణీ పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సందర్భంగా ఉదయం 10గంటలకే 100% పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిచేసిన ముగ్గురు వార్డు సెక్రటరీలను కమిషనర్ రఘునందన్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## పెరిగిన బండ్లమ్మ ఆలయ హుండీ ఆదాయం



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: ప్రసిద్ధిగాంచిన చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖీ బండ్లమ్మ అమ్మవారి ఆలయంలో కల 5 పర్మినెంట్ హుండీలను ఉదయం 11 గంటల నుండి దేవాదాయ శాఖ ఉప కమిషనర్ వారి ఆదేశముల మేరకు బాపట్ల డివిజన్ గోపి పర్యవేక్షణలో ఆలయ పూజారులు ధర్మకర్తల మండలి సభ్యులు పోలీసు వారు భక్తుల సమక్షంలో ఓపెన్ చేసి లెక్కించగా 110 రోజులకు గాను 6,46,975/ రూపాయలు ఆదాయముగా లభించినదని గతము కంటేరూ 1,56,760 రూపాయలు అధికంగా ఆదా యము లభించినదని దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ కలకోట చక్రధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియపరిచారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు పొన్నూరు మేనేజర్ నాగరాజు మరియు వారి సిబ్బంది చందోలు పోలీసు సిబ్బంది వేణుగోపాల్ మరియు కొండల్ రెడ్డి హాజరవగా ట్రస్టు బోర్డు సభ్యులు కేతరాజు, పట్టాభిరామారావు, వక్కలగడ్డ ప్రసాదు, అన్నవరపు ఉషారాణి ,ఎన్నికపల్లి వెంకటప్పయ్య, చౌడగుడి రాంబాబు మరియు శ్రీ కోదండరామ భక్త సమాజం భవనంవారి పాలెం వారు శ్రీ వేంకటేశ్వర సేవా సంఘం రేపల్లె వారు దేవస్థానంఈ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు అని ఆలయ ఈవో జి నరసింహమూర్తి తెలిపారు.



## అంబటి రాంబాబును తక్షణమే అరెస్టు చేయాలి: కనగాల

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు వారి కుటుంబాన్ని సత్తెనపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రి అయిన అంబటి రాంబాబు చేసిన అసభ్య వ్యాఖ్యలను ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి మరియు కొల్లూరు మండల మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ ఆధ్వర్యంలో భారీర్యాలీ తో బస్టాండ్ సెంటర్లో అంబటి రాంబాబు దిష్టి బొమ్మని దగ్దం చేసి,నిరసనలతో కొల్లూరు పోలీసు స్టేషన్లో అంబటి రాంబాబును అరెస్టు చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారికి వ్రాత పూర్వక కంప్లైంట్ ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదప డతాయని ప్రధానోపాధ్యాయురాలు బండి సుగుణమణి అన్నారు. కర్లపాలెం మండలం యాజలి జడ్పి హైస్కూల్ లో ఐ డి ఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్ వారి సహకారంతో పర్యావరణ పరిరక్షణ అవగాహన ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మొక్కల పెంపకం వాటి ఉపయోగాల గురించి విద్యార్థులకు సుగుణమణి వివరించారు. 400 మొక్కలను హైస్కూల్ అందించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు తిరుచ్చి ఐ డి ఎఫ్ సి ప్రోగ్రాం మేనేజర్ జాన్ పాల్,సి ఎస్ అర్ మేనేజర్ కాంతారాజ్,సునీల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పించన్ల పంపిణీ విజయవంతం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం శనివారం మండల పరిధిలోని 15 సచివాలయ పరిధిలో ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు ఎంపీడీవో ఎంవి రమణమూర్తి తెలిపారు. అలాగే తూమాడు గ్రామ సచివాలయ పరిధిలో జిఎస్‌డబ్ల్యూ అధికారి పి.సుబ్బారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నూరు శాతం పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈయన వెంట ఇంజనీర్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

# పూలే స్మృతివనం అనుబంధంగా బీసీ భవనాలు నిర్మించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రాజధాని అమరావతి లో మహాత్మ జ్యోతిబా పూలే స్మృతి వనాన్ని 100 ఎకరాల విస్తీర్ణంలో వెనుకబడిన తరగతులకు చెందిన అన్ని విభాగాల అనుబంధ బీసీ భవనాలను,దేశంలోనే ఆదర్శ అద్భుత కట్టడాలుగా నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ప్రభుత్వాన్ని కోరారు శనివారం స్థానిక శారద ఐటిఐ కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసన మాట్లాడుతూ బీసీ సంక్షేమ శాఖామంత్రి అధికారులు ఫిబ్రవరి-4న సీఎం చంద్రబాబు నాయుడు ముందు బీసీల పలు సమస్యలపై ప్రతిపాదనలు ఉంచుతున్నట్లు పత్రికల్లో వచ్చిన నేపథ్యంలో ఆ మేరకు వారు విజ్ఞప్తి చేశారు. బీసీ సంఘాలుగా తాము అనేక దశాబ్దాలుగా మంత్రులకు శాఖాధిపతులకు బీసీల పలు డిమాండ్లపై విజ్ఞాపనలిస్తూ ఉద్యమిస్తూనే ఉన్నామన్నారు. ఈనాటికి బీసీ మంత్రి సవితమ్మ వారి శాఖాధిపతులు పలు బీసీల డిమాండ్లు పరిష్కరించేలా ప్రతిపాదనలు సీఎం ముందు ఉంచడం ముదావహమన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతిని నిర్మించే క్రమంలో జనాభాలో సగానికి పైగా ఉండి, అనాదిగా ఉత్పత్తి కులాలుగా సమాజాన్ని ఆదుకుంటూ వచ్చి, ఈనాటికీ అన్ని రంగాలలో అన్ని విధాల వెనుకకు నెట్టబడ్డ బీసీ వర్గాల సాధికారిత కోసం రాజధానిలో పెద్దపీట వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గ బిసి సంక్షేమ సంఘ అధ్యక్షులు కేసన్న నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు చెన్ను నాగమల్లేశ్వరరావు, సొంటి సురేష్ బాబు సురేష్ గౌడ్, కేసన్న ముక్తేశ్వరరావు , కర్రీ రవిబాబు, రౌతు వెంకటేశ్వరరావు, శారద ఐటిఐ కరస్పాండెంట్ బడుగు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పౌర హక్కులపై అవగాహన ఉండాలి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: పౌర హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ జె. ప్రభాకర్ రావు అన్నారు. చిన్నగంజాం గ్రామ పరిధిలోని ప్రభుదేవా కాలనీ నందు శనివారం పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో ప్రతి పౌరునికి గల హక్కులను తెలుసుకోవాలని, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. ధనలక్ష్మి, వ్యవసాయ శాఖ ఏవో చంద్రశేఖర్, విద్యుత్ శాఖ ఏఈ బ్రహ్మయ్య, హౌసింగ్ ఏఈ జోసెఫ్, హెడ్ కానిస్టేబుల్ సీతారాం రెడ్డి, వీఆర్వో కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన

చిన్నగంజాం, మేజర్ న్యూస్: చిన్నగంజాం ఉన్నత పాఠశాలలో శనివారం డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నగంజాం పిహెచ్ సి డాక్టర్ చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మరియు యువత డ్రగ్స్ గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని ఆయన అన్నారు. మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాలను, అనారోగ్య సమస్యలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అంబటి రాంబాబును అరెస్టు చేయాలి

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్:తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబును వెంటనే అరెస్టు చేయాలని వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి గంగాధర్ ఆధ్వర్యంలో పలువురు టిడిపి కార్యకర్తలు పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ చేశారు.

## సేవా కార్యక్రమాలను విజయవంతం చేయాలి: పొన్నపల్లి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి మాసంలో నిర్వహించే సేవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా దేవాలయాల ప్రముఖ పొన్నపల్లి సత్యనారాయణ తెలిపారు.శనివారం భట్టిప్రోలలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేదీ మాఘ పౌర్ణమి సందర్భంగా సామూహిక హారతులు ఎక్కువ దేవాలయాల్లో జరుపుకోవాలన్నారు. 14న రెండవ శనివారం సత్సంగము ఫిబ్రవరి 15 వ తేదీ నుండి మార్చి 15 ధర్మ నిధి ధర్మరక్షణ నిధి సేకరణ ను జరపాలన్నారు.ఏకాదశి నగర సంకీర్తన ఈనెల 13వ తేదీ 23వ తేదీ రెండుసార్లు ఏకాదశి వస్తుంది కనుక తప్పనిసరిగా చేయవలెనన్నారు. బాల వికాస కేంద్రాల నెలవారి శిక్షణ సమావేశం ఈనెల 14 మరియు 15 జరుపుకోవాలనీ,గ్రామ ధార్మిక సమితుల సమావేశాలు ఫిబ్రవరి 6 నుండి 14 వరకు జరుపుకోవాలని మొత్తం మీద నెల రోజులు ప్రత్యేక పూజా కార్యక్రమాల లో పాల్గొనాలన్నారు.ఈ సంవత్సరం ఫిబ్రవరి 1 మాఘ పౌర్ణమి సంత్ రవిదాస్ జయంతి ఫిబ్రవరి 15 మహాశివరాత్రి పర్వదినం ఈనెల కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరుతున్నామని పొన్నపల్లి పేర్కొన్నారు.

## పింఛన్ పంపిణీ చేసిన సి.హెచ్.విజయలక్ష్మి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: సి.హెచ్. విజయలక్ష్మి, డివిజనల్ అభివృద్ధి అధికారి, బాపట్ల డివిజన్, ప్రత్యేక అధికారి, మండల ప్రజా పరిషత్, పిట్టలవాని పాలెం ఖాజీపాలెం సచివాలయము నందు పింఛను పంపిణి కార్యక్రమము నందు పాల్గొని పింఛను పంపిణి చేసి పింఛను దారులకు ప్రభుత్వమూ నుండి వచ్చు IVRS కాల్స్ పై అవగాహన కల్పించారు. తదుపరి మండల పరిషత్ కార్యాలయము నందు జూమ్ మీటింగ్ ద్వారా అందరు పంచాయితీ కార్యదర్శులతో ఇంటి పన్నులు మరియు ఇతర పన్నులు వసూలు పై రివ్యూ చేసి త్వరితగతిన వసూలు పూర్తీ చేయవలసినదిగా ఆదేశించియున్నారు. ప్రస్తుతము సచివాలయ పరిదిలో జరుగుతున్నా సర్వేలు త్వరితగతిన పూర్తీ చేయుటకు తగు సూచనలు జారిచేసియున్నారు.సదరు మీటింగ్ నందు ఎంపీడీవో సిహెచ్ శేఖర్, డిప్యూటీ ఎంపీడీవో మరియు డిప్యూటీ ఎంపీడీవో (GSWS) పంచాయితీ కార్యదర్శి ప్రసాదరావు పాల్గొన్నారు.

## ముగిసిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఘనంగా ముగిశాయి. జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీమతి సిహెచ్. విమల పర్యవేక్షణలో జరిగిన ఈ ముగింపు సభ, డ్రైవర్లలో స్ఫూర్తిని నింపడమే కాకుండా ప్రజల్లో అవగాహనను పెంపొందించింది. గౌరవ డ్రైవర్లకు సత్కారం నిరంతర అప్రమత్తతకు నిదర్శనం ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణ 'జీరో యాక్సిడెంట్' అవార్డులు. గత 30 ఏళ్లుగా ఒక్క చిన్న ప్రమాదం కూడా లేకుండా, వేలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చిన డ్రైవర్లను ప్రశంసా పత్రం, నగదు పురస్కారంతో సత్కరించడం జరిగింది. ఇది కేవలం వారికి దక్కిన గౌరవం.డి.పి.టి.ఓ విమల మాట్లాడుతూ, వందలాది మంది ప్రాణాలను తమ చేతుల్లో పెట్టుకుని ప్రయాణించే డ్రైవర్లు సాక్షాత్తు భగవంతుని స్వరూపం అని కొనియాడారు. డ్రైవర్లు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏకాగ్రతతో విధి నిర్వహణ చేయగలరని సూచించారు.ఆర్టీసీ భద్రతకు మారుపేరు ముఖ్య అతిథి జిల్లా రవాణా అధికారి (ఖూ) శ్రీ టి.కె. పరంధామారెడ్డి గారు మాట్లాడుతూ, ఏపీఎస్‌ఆర్టీసీ డ్రైవర్ల క్రమశిక్షణపై తనకున్న నమ్మకాన్ని వ్యక్తపరిచారు. రోడ్డుపై వెళ్లే పాదచారులు, సైక్లిస్టుల భద్రత కూడా డ్రైవర్ల అప్రమత్తతపైనే ఆధారపడి ఉంటుందని గుర్తుచేశారు.



## చరిత్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీల్డ్ ట్రిప్

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి చరిత్ర గురించి తెలుసుకొని అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏబీఎన్ కళాశాల చరిత్ర విభాగాధిపతి డాక్టర్ ఎం దాసు తెలిపారు.శనివారం శ్రీ ఏ.బి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సి రవిచంద్ర కుమార్ సహకారంతో ఒక ఫీల్డ్ ట్రిప్ యాత్రను విజయవంతంగా చేపట్టారు. ఈ ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా విద్యార్థులు విజయవాడలోని బాపూజీ మ్యూజియంను సందర్శించారు. అక్కడ ఉన్న చారిత్రక వస్తువులు, స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధించిన చిత్రాలు, పత్రాలు, పురావస్తు ప్రాముఖ్యత గల వస్తువుల ద్వారా విద్యార్థులు భారతదేశ చరిత్రపై ప్రాయోగిక అవగాహన పొందారు. ఈ యాత్రకు చరిత్ర విభాగాధిపతి డా. ఎం. దాసు నాయకత్వం వహించి విద్యార్థులకు వివిధ అంశాలపై వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండటంతో పాటు చరిత్ర పట్ల ఆసక్తిని మరింత పెంపొందించిందని కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు.



## ఆముదాలపల్లిలో పింఛన్ పంపిణీ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అన్నగాని సత్యప్రసాద్ ఆదేశానుసారం ఒక్కరోజు ముందుగానే శనివారం నిజాంపట్నం మండలం ఆముదాలపల్లి పంచాయతీలో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి గత నెలలో పింఛన్ తీసుకుని మరణించిన ఇద్దరు వ్యక్తులైనటువంటి దబ్బకూటి వెంకటేశ్వర్లు, నర్రా వెంకటేశ్వర్లు, అది తెలుసుకున్న ఎంపీడీవో ఎన్. నాగలక్ష్మి స్పందించి మరణించిన వారి భార్యలకు ఇరువురికి నూతన స్పౌజ్ పెక్షన్ల ను మంజూరు చేయించి ఇరువురికి అందించారు. కార్యక్రమంలో స్థాని క సర్పంచ్ వెంకాయమ్మ, కృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు పం దరబో యిన శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు నాగరాజు, గ్రామ పెద్దలు ఉన్నారు.



## సొంటి పూర్ణచంద్రరావును అభినందించిన కేసన

రేపల్లె, మేజర్‌న్యూస్: విధి నిర్వహణలో భాగంగా మండల పరిధిలో మోర్లవారి పాలెం మండల సమాఖ్య క్లస్టర్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా పనిచేస్తూ ఉత్తమ అధికారిగా శొంఠి పూర్ణచంద్రరావు అవార్డు అందుకోవడం అభినందనీయమని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి పురస్కారాన్ని అందుకున్న పూర్ణచంద్రరావు ను బొకే దృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి చేబ్రోలు రవిబాబు మండల సమైక్య ఏపీఎం గోపి మండల సమైక్య అధ్యక్షురాలు కవిత సిసి ఆనంద్ అకౌంటెంట్ ప్రసన్న బాలకృష్ణ వివోఏ భవాని మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు న్యాయ విజ్ఞానంపై అవగాహన




మార్టూరు, మేజర్ న్యూస్: విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల దశలో నేరాలకు, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండటం వల్ల మెరుగైన పౌరులుగా ఎదిగే అవకాశం ఉందని అద్దంకి కోర్టు న్యాయవాదులు పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సాయంత్రం నిర్వహించిన న్యాయ విజ్ఞాన అవగాహన సమావేశంలో వారు విద్యార్థులతో మాట్లా డారు. మహిళా న్యాయవాది ఎం. గృహలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లు మరియు ఇంటర్నెట్లను విజ్ఞానం పెంపొందించుకోవడం కోసమే వినియోగించుకోవాలని, బాల్యంలో నేరాలు చేస్తే ఎదురయ్యే శిక్షలు, చట్టాల గురిం చి అవగాహన కల్పించారు. ఇతర న్యాయ వాదులు కే. రామకృష్ణ రావు, పి. ధనుంజయ, సాయి కిరణ్ ప్రధానోపాధ్యా యురాలు సుధారాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

## తొలిరోజే 87.55 శాతం పింఛన్లు పంపిణీ

### ఇంచార్జ్ ఎంపీడీవో వజ్జా శ్రీనివాసరావు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలం లోని 17 సచివాలయ పరిధిలో 5978 మంది పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉండగా తొలిరోజే 5234 మందికి పెన్షన్లు పంపిణీ చేసి 87.55 శాతం పూర్తయినట్లు ఇంచార్జ్ ఎంపీడీవో వజ్జా శ్రీనివాసరావు తెలిపారు.. 17 సచివాలయాల పరిధిలో 744 మందికి పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. బండ్లమూడి సచివాలయ పరిధిలో 31 మందికి, బూదవాడలో 56 మందికి, చంద్రపాడు లో 46 మందికి, చినరావిపాడు లో 21 మందికి, దేవరపాలెం లో 43 మందికి, గాడిపర్తివారి పాలెం లో 22 మందికి, గోనుగుంటలో 54 మందికి, ఇలపావులూరులో 37 మందికి, కె.వి పాలెం లో 80 మందికి, మంచికలపాడులో 40 మందికి, నిప్పట్లపాడులో 18 మందికి, పి నాయుడుపాలెంలో 47 మందికి, పల్లామల్లిలో 92 మందికి, పులికొండలో 28 మందికి, ఆర్ ఎల్ పురం లో 45 మందికి, రామచంద్రాపురంలో 58 మందికి, తొర్రగుడిపాడు సచివాలయ పరిధిలో 26 మందికి పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉందని ఇంచార్జ్ ఎంపీడీవో వజ్జా శ్రీనివాసరావు తెలిపారు.

## ఇంటి, నీటి పన్నులను త్వరితంగా చెల్లించాలి

### - డిప్యూటీ ఎంపీడీవో సుమంత్



పంగులూరు, మేజర్‌న్యూస్: మండలములోని 21 గ్రామ పంచాయతీల గృహాలకు సంబంధించిన పన్ను బకాయిలను ఫిబ్రవరి 15వ తేదీలోపు చెల్లించకపోతే నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని డిప్యూటీ ఎంపీడీఓ కె.సుమంత్ హెచ్చరించారు. మండల పరిషత్ నందు 21 గ్రామాల సెక్రటరీలతో మాట్లాడుతూ ప్రజలకు ఇంటి పన్ను బకాయిలు విషయములో దండోరా ద్వారా తెలియజేయాలన్నారు. స్వర్ణ పంచాయితీ పోర్టల్ లో వారే ఆన్లైన్ ద్వారా చెల్లించే విషయాన్ని ప్రజలకు తెలియాలని సెక్రటరీలకు ఆదేశించారు, అదే విధముగా ఇంటి పన్ను బకాయిల కోసం పంచాయితీ సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ తో వసూలు చేయవలసిన అవసరం ఉన్నదని, ఈ ప్రత్యేక డ్రైవ్ లో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుని గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూర్చుకోవాలని తెలిపారు.

## సమ్మె నోటీస్ ఇచ్చిన అంగన్వాడీలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 12వ తేదీన జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు గిద్దలూరు ప్రాజెక్టులోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు ఫిబ్రవరి 12వ తేదీన సమ్మె చేస్తున్నామని శనివారం గిద్దలూరు ఐసిడిఎస్ అధికారి కె.మహితకి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు డి స్వర్ణ, ఏ మున్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్ తీసుకురావడం దుర్మార్గమైన చర్య అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అయినా ఇప్పటికీ అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. గత సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని అన్నారు. గిద్దలూరు ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు 12వ తేదీ బంద్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు విజయలక్ష్మి, కొండమ్మ, కే.బాలమ్మ, నాగలక్ష్మి, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## పోలురాజుకు కృష్ణకిషోర్‌కు నివాళి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం పొదలకుంటపల్లి గ్రామంలో ఉంటున్న సర్పంచ్ ఆవుల రాజగోపాల్ పెద్దనాన్న ఆవుల పోలురాజు (87) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు 'ముత్తుముల కృష్ణ కిశోర్' రెడ్డి వారి నివాసం వద్దకు వెళ్లి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వీరితో పాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, జడ్పీటీసీ మధుసూదన్, కడియం శేషగిరి, వీరనారాయణ, మోరెబోయిన శేఖర్, మహేశ్వరరావు, వేల్పుల మహేంద్ర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# లాభాపేక్ష లేకుండా ఆకలిపై యుద్ధం

**ప్రతి శనివారం అన్నదానం కొనసాగిస్తా: డాక్టర్ మల్లికార్జునరెడ్డి**



పామూరు, మేజర్‌న్యూస్: ఆకలి ముందు హోదాలు, పదవులు, సంపదలన్నీ అర్థహీనమని మరోసారి రుజువైంది. మానవత్వమే అసలైన మత మని తన నిశ్శబ్ద సేవతో చాటిచెబుతున్నారు రవణమ్మ మెమోరియల్ మల్లికార్జునరెడ్డి మల్టీస్పెష లిటీ హాస్పిటల్ అధినేత, ఎముకలు-కీళ్ల వ్యాధుల నిపుణులు డాక్టర్ పి. మల్లికార్జున రెడ్డి పామూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో శనివారం నిర్వహించిన అన్నదానం పేదలు, దినసరి కూలీలు, ఉపాధి కోల్పోయిన కుటుంబాలకు నిజమైన ఊరటనిచ్చింది. రవణమ్మ మెమోరియల్ మల్లికా ర్జునరెడ్డి మల్టీస్పెషలిటీహాస్పిటల్ ఆధ్వర్యంలో యువ సముద్రం ఫౌండేషన్, నెక్స్‌జెన్ రోబోటిక్స్ సహ కారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా డాక్టర్ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ రోజంతా కష్టపడ్డాక కూడా ఆకలితో పడుకునే వారు మన చుట్టూనే ఉన్నారు. వారి కడుపు నిండితే నాకు దక్కే ఆనందమే నిజమైన సంపద. ఇది దానధర్మం కాదు నా జీవితంలో భాగమైన సేవ అని తెలిపారు. ఆకలితో ఒక్కరూ ఉండకూడదన్న లక్ష్యంతో ప్రతి శనివారం మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు అన్నదాన కార్యక్ర మాన్ని నిరంతరంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈకార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినం దుకు యువ సముద్రం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి.మాధవ రెడ్డి, నిర్వాహక బృందం డాక్టర్ మల్లికార్జున రెడ్డిని అభినందించారు.

## గ్రామాల్లో సమస్యలు అధికారులు దృష్టికి తీసుకురావాలి

**సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకొని రావాలని తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య పేర్కొన్నారు. ప్రతి నెల చివరి వారం జరిగే సివిల్ రైట్స్ డే ప్రోగ్రాం ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం చీమకుర్తి మండలం చీమలమర్రి ఎస్సీకాలనీలో తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ పౌరుల యొక్క హక్కులు గురించి వివరించారు. గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలి పారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలోని ప్రజలు స్మశానం కొరకు స్థలం, నూతన పెన్షన్లు, ఇంటి నివేసన పట్టాలు మంజూరు చేయాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారు ఆర్.బ్రహ్మయ్య, ఇన్చార్జ్ ఎంపీడీవో వజ్జా శ్రీనివాసరావు, గ్రామ రెవిన్యూ అధికారి వెంకటరెడ్డి, పంచాయతి సెక్రటరీ పద్మజ గ్రామ నాయకులు అత్యాల ఏసోబు మరియు స్థానిక చీమలమర్రి ఎస్సీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## 2న రామతీర్థంలో బహిరంగ వేలంపాట

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలం లోని రామతీర్థం గ్రామంలోని మోక్ష రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఒక రోజునకు వేలం పాటలు ఫిబ్రవరి 2వ తేదీ ఉద యం 10:30 గంటలకు దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో బహిరంగ వేలం పాట ఉంటుందని, 2026 మహా శివరాత్రికి, కొబ్బరికాయలు, పూజ వస్తు వులు అమ్ముకునే హక్కు పాటకు ఐదువేలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందని, శివరాత్రి రోజు ఉదయం 5 గంటల నుండి మరు సటి రోజు ఉదయం 5గంటల వరకు మాత్రమే పాటకాలం ఉంటుందని రామ తీర్థం, శ్రీ మోక్ష రామలింగేశ్వర స్వామి దేవస్థానం, డి రజనీకుమారి తెలిపారు.

## 'మహాత్మాగాంధీ గురించి మరోసారి' పుస్తకం ఆవిష్కరణ




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు సుందరయ్య భవనం నందు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రఖ్యాత ఆర్థికవేత్త, జవహర లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఎమరిటస్ ప్రొఫెసర్ ప్రభాత్ పట్నా యక్ రచించిన 'మహాత్మా గాంధీ గురించి మరోసారి' అనే పుస్తకాన్ని కేంద్ర కమిటీ సభ్యురాలు డి. రమా దేవి ఆవిష్కరిస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో హిందూత్వ శక్తులు స్వాతంత్ర్యోద్యమ జాతీయతను తమ దైనట్టు వక్రీకరిస్తూ, తమకు భిన్నంగా మాట్లాడేవారిని 'దేశద్రోహులు'గా ముద్ర వేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, సయ్యద్ హనీఫ్ జీవి కొండారెడ్డి, కంకణాల ఆంజనే యులు, ఎం.రమేష్, డి.సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఒంగోలు అభివృద్ధికి సుధాకర్ సేవలు విలువైనవి

**ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత - పదవీ విరమణ చేసిన ఎసిపి సుధాకర్‌కు ఘన సన్మానం**






ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగర అభివృద్ధికి సుధాకర్ చేసిన సేవలు ఎంతో విలువైనవని నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు. ఒంగోలు నగరపాలక సంస్థ ప్రణాళికా విభాగంలో అసిస్టెంట్ సిటి ప్లానర్‌గా పనిచేసిన జాగాబత్తుని సుధాకర్ రావు పదవీ విరమణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈసందర్భంగా స్థానిక ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొని సుధాకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో రోడ్ల విస్తరణ కార్యక్రమంలో సుధాకర్ ఎంతో సమర్థవంతంగా పనిచేశారని తెలిపారు. ఆక్రమణల తొలగింపులో అనేక అడ్డంకులు ఎదుర్కొని ముందుకు సాగారని గుర్తు చేశారు. వివాద రహితుడిగా, మంచి మనిషిగా విధి నిర్వహణలో ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ గుంటూరు రీజనల్ డైరెక్టర్ మధుకుమార్, బిల్డర్స్ అసోషియేషన్ ప్రతినిధి రాజేంద్ర, ఎల్‌టిపిల సంఘం నాయకులు రాజు, కార్పొరేటర్లు దాచర్ల రమణయ్య, చింతపల్లి గోపి, అంబటి ప్రసాదరావు, శేషయ్య, శాండిల్య, టిడిపి నాయకులు పసుపులేటి శ్రీను, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ బాబురావు, ఆర్డీ ఆఫీసు టిపిఓ పవన్‌కుమార్, కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ రాంభూపాల్‌రెడ్డి, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, మేనేజర్ పి శ్రీహరి, రెవిన్యూ అధికారి ఎల్ బాస్కర్‌బాబు, శానిటరి సూపర్ వైజర్ ఎన్ పిచ్చయ్య, కార్పొరేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు. కార్పొరేషన్ ఉద్యోగులు, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది, బిల్డర్లు, ఎల్‌టిపిలు, సుధాకర్ స్నేహితులు, బంధువులు సుధాకర్ దంపతులను ఘనంగా సన్మానించారు.

# యూరియా కొరతే లేదు

- 150 మెట్రిక్ టన్నుల నిల్వలు
- ఏడిఏ జైన్ లుద్దీన్





పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండలంలో యూరియా కొరత లేదని రైతులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా అవసరమైన మేరకే యూరియా తీసుకొని వరి పంటలకు వినియోగించుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు జైన్ లుద్దీన్ తెలిపారు. మండల పరిది లోని రైతు సేవ కేంద్రాలలో ప్రస్తుతం 45 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉండగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 10 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల వద్ద 90 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. మండలంలో దాదాపు 150 మెట్రిక్ టన్నుల యూరి యా అందుబాటులో ఉందని తెలిపారు.మోపాడు రిజర్వాయర్ లో నీరు అందుబాటులో ఉండటంతో బొట్లగూడూరు, మోపాడు, తూర్పు కట్టకిందపల్లి, నుచ్చుపొద, కంబాలదిన్నె గ్రామాల రైతులు జనవరి 15 తరువాత వరి నాట్లు వేశారని ప్రస్తుతం వరి పంట సుమారు 20 రోజుల దశలో ఉన్నందున మొదటి విడతగా యూరియా వేయాల్సిన సమయం వచ్చిందని అందుకు సరిపడా ఎరువులు నిల్వలో ఉన్నాయన్నారు. శనివారం మండల వ్యవసాయ అధికారి అబ్రహం లింకన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, రైతు సేవ కేంద్రం, మన గ్రోమోర్ సెంటర్ సహా పలు ఎరువుల దుకాణాలలో యూరియా నిల్వలను తనిఖీ చేశారు. అనంతరం పట్టణంలోని రైతు సేవ కేంద్రంలో మండల పరిధిలోని సచివాలయాల్లో పనిచేస్తున్న విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పీఎం కిసాన్, రాయితీ పనిముట్లు తదితర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందేందుకు ప్రతి రైతుకు ఫార్మర్ ఐడి సృష్టించాలని స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి రైతుకు ఫార్మర్ యాప్ ఇన్‌స్టాల్ చేయించాలని సూచించారు. అలాగే రబీ సీజన్‌లో మండల పరిధిలో సాగుచేసిన అన్ని పంటలను ఈ క్రాప్‌లో ఫిబ్రవరి 20లోపు తప్పనిసరిగా నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.



## సీఎం సహాయ నిధి ద్వారా రు. 5 లక్షలు అందజేత

ఇంకొల్లు, మేజర్‌న్యూస్:ముఖ్యమంత్రి సహాయ నిధి ఇంకొల్లు గ్రామానికి చెందిన కరణం రోహిత్ కుమార్ కు అత్యవసర చికిత్స కొరకు ఎల్‌ఓసి ద్వారా రూ: 5 లక్షల చెక్కును లబ్ధిదారులకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అందజేశారు. ఈ సందర్భంగా రోహిత్ కుమార్ మెరుగైన వైద్యం చేయించుకొని త్వరగాకోలుకోవాలని ఏలూరి ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇంకొల్లు మండల అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు వలేరు మార్కు, జనసేన ఇన్‌చార్జి పెదపూడి విజయ్‌కుమార్, పర్చూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుంజి వెంకట్రావు, కొణికి సొసైటి అధ్యక్షులు బోడెంపూడి సుబ్బారావు, ఇంకొల్లు సొసైటి అధ్యక్షులు కరి శ్రీనివాసరావు, వడ్లమూడి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలతో ఆదర్శ సుపరిపాలన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలుచేస్తూ ఆదర్శ సుపరిపాలన అందిస్తున్నట్లు మండల టిడిపి సీనియర్ నేత ఏ.రామకృష్ణంరాజు అన్నారు. శనివారం మండలంలోని పెదరాజుపాలెం పంచాయతీ పరిధిలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో రామకృష్ణంరాజు,నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురికి పింఛన్ నగదు అందజేసి అనంతరం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా రాష్ట్ర ప్రభుత్వం నిలిచినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణంరాజు, వీఆర్వో మాల్యాద్రి, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## ఈవోఏలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి: ఏపిఎం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ఏపీ వెలుగు ఈవో ఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం (సిఐటియు ) హనుమంతునిపాడు మండలం ఈవో ఏ లీడర్స్ ఆధ్వర్యంలో ఇంచార్జి ఏపిఎం తాళ్లూరీ జీవరత్నముకు శనివారం డిమాండ్స్‌తో కూడినసమ్మె నోటీసు అందజేయడం జరిగినది. అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి రాయల మాలకొండయ్య మాట్లాడుతూలేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనరూ 26000 చెల్లించాలని ,పని భద్రత కల్పించాలని ,రాష్ట్రంలో ఈఓఏలు పొదుపు సంఘాల మహిళలకు సేవలు అందిస్తున్నారు. ఉద్యోగ భద్రత కోసం, గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యము, స్త్రీ నిధి ఇన్సెంటివ్ బకాయిలు చెల్లింపు, మొబైల్స్, సిమ్ కార్డ్స్ ఇచ్చి రీఛార్జ్ చేయించాలని,తదితర డిమాండ్ల సాధనకై కార్మిక హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్న లేబర్ కోడ్స్ రద్దు కోసం ,కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు 2026 ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో అందరూ పాల్గొనాలని జిల్లా సిఐటియు కార్యదర్శి రాయల మాలకొండయ్య అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణ అమ్మకాలను ఆపాలని, ప్రజాసంపదను కాపాడాలని ,హెచ్‌ఆర్స్ పాలసీ అమలు చేయాలని, రెండు సంవత్సరముల స్త్రీ నిధి ఇన్సెంటివ్ బకాయిలు చెల్లించాలని ,మహిళా మార్టులో పొదుపు మహిళలు పెట్టిన పెట్టుబడులు తిరిగి సభ్యులకు చెల్లించాలని ,స్వావలంబన అమౌంట్ నుపొదుపు మహిళలకు తిరిగి చెల్లించాలని, గ్రూపు ఇన్సూరెన్స్ అమలు చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కోకన్వీనర్ రాణి , స్వప్న, వెంకటరత్నం, మనీషా, తేజ ,మెటల్డా, శాంతకుమారి, జ్యోతిక ,శివకుమారి ఎస్తేరు సాలమ్మ, ఆదిలక్ష్మితదితరులు పాల్గొన్నారు.



## మర్రిపాలెం గ్రామంలో 'పొలంబడి'

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని మర్రిపాలెం గ్రామంలో వ్యవసాయ శాఖ వారు మేలైన యాజమాన్య పద్ధతులపై జీఏపి పొలం బడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని జొన్న పంటను క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎరువుల యాజమాన్యం సూక్ష్మ పోషకాల యాజమాన్యం ప్రస్తుతం పంటపై సస్యరక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో జొన్న సాగుచేసిన రైతుల పంటలను సందర్శించి ప్రస్తుతం జొన్న పంటలో జొన్న పంట బెట్ట పరిస్థితుల్లో ఉన్నందున పై పాటుగా 19.19.19 కిలో ఒక ఎకరానికి పై పాటుగా పిచికారి చేసుకోవాలని చెప్పి రైతులకు తెలియజేశారు ఈ విధంగా చేయటం వలన పంటను 10 నుంచి 15 రోజుల వరకు బెట్ట పరిస్థితులు నుండి పంటను కాపాడుకోవచ్చని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొలంబడి రైతులు పాల్గొన్నారు.



## పింఛన్లను పంపిణీ చేసిన ఎంపిడిఓ

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని మోక్షగుండం గ్రామ పంచాయతీలో కొత్తగా ఫిబ్రవరి నెలలకు సంబంధించి మంజూరైన 3 వితంతు పింఛన్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవీ రంగనాయకులు శనివారం పంపిణీ చేశారు. అనంతరం స్వర్ణ మోక్షగుండంగ్రామాన్ని సందర్శించి పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న యూనిఫైడ్ కుటుంబ సర్వే , ఇంటి పన్నుల పురోగతి, స్వామిత్ర కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీటీ జిలానీ బాషా, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి పి.రమేష్ బాబు, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ పి.అశోక్ కుమార్ రెడ్డి, డిజిటల్ అసిస్టెంట్ ఎ.కాంచన, గ్రామ పెద్దలు తమ్మినేని పెద్దిరెడ్డి, ఉప్పులూరి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడల్లో వేటపాలెం జట్ల రాణింపు



వేటపాలెం, మేజర్‌న్యూస్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో ఈ నెల 29, 30 తేదీలలో బాపట్ల మున్సిపల్ హైస్కూల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్17 బాల బాలికల కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో వేటపాలెం మండలానికి చెందిన జట్లు ప్రతిభ చూపాయి. ఈ పోటీల్లో వేటపాలెం బాలికల కబడ్డీ టీం, బాలుర వాలీబాల్ టీం లు ద్వితీయ స్థానం సాధించి రన్నర్స్ ట్రోఫీలు అందుకున్నట్లు మండల కోఆర్డినేటర్ దేవబిక్షం తెలిపారు. బాలికల కబడ్డీ టీంలో పాల్గొన్న క్రీడాకారిణులందరూ వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందినవారవడం విశేషమన్నారు. టీం సభ్యులైన గాయత్రి, వైష్ణవి, హిమబిందు, రోజా, వర్షిత, నాగదుర్గ, సౌమ్య, బుజ్జిలకు జిల్లా విద్యాశాఖ అధికారి డి. శ్రీనివాస సింగ్ ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో జిల్లా కేంద్రంలో కబడ్డీ, వాలీబాల్ క్రీడలకు శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎంపికైన క్రీడాకారులందరూ ఈ శిక్షణ శిబిరాల్లో తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓలు, హెచ్‌ఎం డి. సరోజిని, పిడి జె. శ్రావణి, స్టాఫ్ సెక్రటరీ కె. సోమశేఖర్, యు. వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.



## పేదల వైద్యానికి కూటమి అధిక ప్రాధాన్యత



టంగుటూరు, మేజర్‌న్యూస్: సీఎం.ఆర్.ఎఫ్‌తో పేద ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు మంత్రి పంపిణీ చేశారు. 38 మంది లబ్ధిదారులకు రూ.28 లక్షల 30 వేల విలువైన చెక్కుల్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం.ఆర్.ఎఫ్‌తో పేద ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారు. పేదల వైద్యం,ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది. గత వైసీపీ పాలనలో వైద్య ఆరోగ్యశాఖను గాలికొదిలి ప్రజల ప్రాణాలతో చెలగాట మాడారు. కూటమి పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా సౌకర్యాలు కల్పిస్తున్నాం. పేద ప్రజల కోసం రూ.25 లక్షల ఉచిత ఆరోగ్య భీమా సౌకర్యం తీసుకొస్తున్నాం. సంజీవని పథకంతో రాష్ట్రం లోని ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను డిజిటలైజేషన్ చేస్తామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

## మల్లికార్జునస్వామి తిరునాళ్లలో శివప్రసాద్ పూజలు



నిజాంపట్నం, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ రోజుల్లో కొంత సమయాన్ని దైవ సన్నిధిలో గడిపిన నాడే మనసుకు ప్రశాంతత దొరుకుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని అడవులదీవి గ్రామంలో శ్రీ భ్రమరీ బాల త్రిపుర సుందరి సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి తిరుణాలు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవ కార్యక్రమంలో శివప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు గుర్రం మురాహరి, రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, కేసన రామకృష్ణ, నీటి సంఘాల డిసి ఎరగళ శ్రీనివాసరావు, నిజాంపట్నం మండల పార్టీ ఉపాధ్యక్షులు సొంఠి శ్రీనివాసరావు, నాయ కులు మోర్ల రాంప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు రాజేష్ ఖన్నా, కూచిపూడి మోహన్ రావు, నాయకులు ,కార్యకర్తలు, గ్రామస్తులు ,తదితరులు ఉన్నారు.



## జిల్లాలో ప్రజలకు సుపరిపాలన అందించాలి

### సంక్షేమ కార్యక్రమాల సమీక్ష సమావేశంలో అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆదేశం

సూర్య ప్రతినిధి, మార్కాపురం: జిల్లాలో ప్రజలకు సుపరిపాలన అందించడానికి చర్యలు తీసు కోవాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి జాయింట్ కలెక్టర్ సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మార్కాపురం జిల్లా నూతనంగా ఏర్పడిందని ప్రజలకు అనుకూలంగా జిల్లా కార్యాలయాలను ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ కార్యాల యాల్లో ప్రజలకు తెలిసే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో వారంలో మూడు రోజులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలలో నిర్వహించే ఆఫీసు ఫైల్స్‌ను ఇ ఆఫీస్‌లో నిర్వహించాలని ఆయన చెప్పారు. కార్యాలయ సిబ్బంది అందరూ తప్పకుండా ఆఫీస్ మ్యాన్యువల్స్ తెలుసు కోవాలన్నారు. మార్కాపురం జిల్లాలో ప్రజలకు మంచి సేవలు అందించడానికి అధికారులు సహక రించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి స్వరూప రాణి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ నాయక్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి పద్మావతి పాల్గొన్నారు.

## సీఎంపై అంబటి వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం

### బహిరంగ క్షమాపణ చెప్పాలి : బీజేపీ నేత డాక్టర్ ఏలూరి



సూర్య ప్రతినిధి, మార్కాపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలకు బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తీవ్రంగా ఖండించారు.. అంబటి ఉపయోగించిన పదజాలం సభ్యసమాజం తలదించుకునేలా ఉండటమే కాకుండా, గౌరవాన్ని దిగజార్చేదిగా ఉందని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. అంబటి రాంబాబు తక్షణమే తన వ్యాఖ్యల పట్ల బహిరంగ క్షమాపణలు చెప్పాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నామన్నారు.. రాజకీయాల్లో గౌరవం, విలువలు, పరస్పర మర్యాద అనేవి తప్పనిసరి అని గుర్తుచేశారు.. కాగా తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ చేశారని ఆరోపిస్తూ టీడీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై వివాదం నెలకొంది.. మరోవైపు లడ్డూలో జంతు కొవ్వు కలపలేదని సీబీఐ తన ఛార్జ్ షీట్ లో పేర్కొంది.

## ప్రాంగణ ఎంపికలో 286 మంది శ్రీహర్షిణి విద్యార్థులు ఎంపిక

ఒంగోలు, మేజర్‌న్యూస్:ఒంగోలు శ్రీహర్షిణి డిగ్రీ అండ్ కేజీ కళాశాలలో శనివారం బెంగళూరుకు చెందిన ఫోక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. ఎంపికలలో శ్రీహర్షిణి డిగ్రీ కళాశాలకు చెందిన 286 మంది విద్యార్థులు ఎంపికైయ్యారు. ఫోక్స్‌కాన్ కంపెనీకి 156, టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీకి 130 మంది విద్యార్థులు ఎంపిక కాబడ్డారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము క్రమం తప్పకుండా కాలేజీ స్థాపించిన నాటి నుండి డిగ్రీ విద్యార్థులకు ఇంజనీరింగ్ తో పోటీగా ప్రాంగణ ఎంపికలను నిర్వహిస్తూ వాటికి కావలసిన కోచింగ్ కూడా డిగ్రీ మొదటి సంవత్సరము నుండే ఉచితంగా ఇస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీహర్షిణి అని తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో సెక్రెటరీ, కరస్పాండెంట్ గోరంట్ల కవిత, శ్రీహర్షిణి విద్యాసంస్థల డీన్ దాది ఆంజనేయులు, ప్రిన్సిపల్ నాగేంద్ర కుమార్, ఏవో ప్రతాప్, గిరీష్, శంకర్ ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



# అంబటి రాంబాబు వ్యాఖ్యలు సిగ్గుచేటు: ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: సీఎం చంద్రబాబు నాయుడు మాతృమూర్తిని దూషించడం నేరమని తక్షణమే అంబటిని అరెస్టు చేసి అతనికి పడే శిక్షణ చూసి ఎవరైనా స్త్రీల వైపు కన్నెత్తి చూడాలంటే భయపడాలని వైసీపీ నాయకులు రౌడీల్లాగా చెల్లరేగిపోతున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. చంద్రబాబు నాయుడుని ఉద్దేశించి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరంగా, సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పేర్కొన్నారు. వైసీపీ మాజీ మంత్రులు అడ్డూ అదుపు లేకుండా రోడ్లపై తిరుగుతూ అసభ్య పదజాలంతో దూషణలకు దిగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. కల్తీ లడ్డు వ్యవహారంలో అడ్డంగా దొరికిన వైసీపీ ఇప్పుడు ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్



పాలిటిక్స్‌కు పాల్పడుతోందని డాక్టర్ లక్ష్మీ విమర్శించారు. అందులో భాగంగానే అంబటి రాంబాబు చేస్తున్న వ్యాఖ్యలు ఉన్నాయని స్పష్టం చేశారు. "అంబటికి వయసు పెరిగింది కానీ బుద్ధి మారలేదు. ఆయన వ్యాఖ్యలు కుటుంబ సభ్యులు కూడా అసహ్యించుకునే స్థాయిలో ఉన్నాయి" అని డాక్టర్ లక్ష్మీ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తిరిగి అసెంబ్లీకి రావడానికి పాతికేళ్లు పట్టిన వ్యక్తి, ఇప్పుడు ఇతరులపై నోటి దూలతో విరుచుకుపడడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ఇలాంటి భాష, ఇలాంటి ప్రవర్తనతో అంబటి ఇకపై ప్రజా ప్రతినిధిగా మారే అవకాశం లేదని గొట్టిపాటి లక్ష్మీ స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడుని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వాస్తవానికి అంబటికే వర్తిస్తాయని ఆమె అన్నారు. చివరగా, 'అంబటి వ్యాఖ్యలపై వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు? పార్టీ ఇలాంటి దూషణల సంస్కృతిని సమర్థిస్తుందా?' అంటూ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రశ్నించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, తగిన సమయంలో తగిన తీర్పు ఇస్తారని ఆమె హెచ్చరించారు.

# చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

### పలు అంశాలకు కౌన్సిల్ ఆమోదం







చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం చైర్‌పర్సన్ గోపు వరపు రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిల్ అజెండాలోని అంశాలు... 15 ఫైనాన్స్ గ్రాంట్ 51 లక్షలు, డిఎంఎఫ్ గ్రాంట్ ద్వారా అంబేద్కర్ నగర్ రూ1.20 కోట్లతో మరియు క్రిస్టియన్‌పాలెం లోరూ1.20కోట్లతో ఎస్.హెచ్.జీ., హెల్ప్ భవన నిర్మాణమునకు (ఎన్. ఓ. సి)., నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వుటకు మరియు రోటరీ క్లబ్ ద్వారా పట్టణంలో వీధి పేర్లు తెలుపుటకు సైన్ బోర్డ్స్ నిర్మించుటకు కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు మరియు కమిషనర్ వై రామకృష్ణయ్య, మేనేజర్ సురేష్, అసిస్టెంట్ ఇంజనీర్,, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు ఉన్నారు.

# సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటిని అరెస్టు చేయాలి

పంగులూరు, మేజర్‌న్యూస్: వైసిపి నేత ,మాజీ మంత్రి అంబటి రాంబాబుపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై తీవ్ర అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేయడం పట్ల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావూరి రమేష్, మాజీ జెడ్పిటిసి కుక్కపల్లి ఏడుకొండలు మండిపడ్డారు. అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అసభ్య పదజాలంతో బూతులు తిడుతూ మాట్లాడిన మాటలు సోషల్ మీడియా ద్వారా, టీవీ మాధ్యమాల ద్వారా వైరల్ అయ్యాయి. దీంతో ఆ గ్రహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఒక ప్రకటనలో





దీనిని ఖండించారు.సీఎం స్థానంలో ఉన్న వ్యక్తిని ఇంతటి అసభ్యకరంగా దూషించడం హేయమైన చర్య అని అన్నారు. అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, ప్రజలందరి ముందు చేతులు జోడించి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి అని మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్, మాజీ జెడ్పిటిసి కొత్తపల్లి ఏడుకొండలు డిమాండ్ చేశారు. కల్తీ నెయ్యి వాడి తిరుమల లడ్డూలను అపవిత్రం చేసిన జగన్ జనాల్ని మోసం చేయడం కోసం దేవాలయ యాత్ర మొదలుపెట్టడని ఎద్దేవా చేశారు. వైసిపి బూతు నాయకులకు సద్బుద్ధి ఇవ్వాలంటూ దేవాలయ యాత్ర చేయమని రమేష్, ఏడుకొండలు హెచ్చరించారు. ముఖ్యమంత్రిని అసభ్య పదజాలంతో దూషించిన అంబటిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రజల్లో మార్పు రావాలి: జిల్లా ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల్లో మార్పు వచ్చినప్పుడే రోడ్డు ప్రమాదాలు ఖచ్చితంగా నివారించవచ్చని ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు అన్నారు. 37వ జాతీయ రహదారి భద్రత మహోత్సవాల్లో భాగంగా వివిధ కాలేజీ విద్యార్థులతో కలిసి జిల్లా పోలీసులు కార్యాలయం వద్ద జిల్లా ఎస్పీ రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రతిజ్ఞ చేయించి అక్కడ నుండి అద్దంకి బస్టాండ్ సెంటర్ వరకు పోలీసు అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి రోజు జిల్లా, రాష్ట్ర, దేశవ్యాప్తంగా రోడ్డు యాక్సిడెంట్ వలన చాలామంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. ఎంతో మంది కుటుంబాలలో కుటుంబ పెద్దలు, పిల్లలు మరణించటం చాలా బాధించతగ్గ విషయమన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ పట్ల అవగాహన పెంచుకొవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ట్రాఫిక్ పట్ల ఎప్పుడూ ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉంటారో అప్పుడే రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చారు. తల్లిదండ్రులు మీపై ప్రేమతో వాహనాలు కొనిస్తారని, వాహనం నడుపుతున్న సమయంలో హెల్మెట్ పెట్టుకుని వాహనాలు నడిపితే ఎదైన ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలతో భయటపడవచ్చున్నారు. యువకులు ఉత్సాహంతో రోడ్డు పై వాహనాలు వేగంగా నడిపి యాక్సిడెంట్‌కు గురవుతున్నారని ఎస్పీ ఒక్కింత అవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనాలు నడుపుతున్న సమయంలో హెల్మెట్ ధరించాలని, అదేవిధంగా కారు డ్రైవ్ చేస్తున్న సమయంలో సీట్ బెల్ట్ ధరించాలని మీతోపాటు మరో పది మంది చెప్పాలని యువకులతో ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. ఇదిలా ఉంటే గత మూడు నెలల నుండి ప్రకాశం, మార్కాపురం జిల్లా వ్యాప్తంగా బ్లాక్ స్పాట్స్ గుర్తించి ప్రత్యేక చర్యలు చెపట్టాము. గ్రామ రోడ్డుల నుండి రాష్ట్ర, జాతీయ రోడ్డుపైకి వస్తున్న సమయంలో అ ప్రదేశంలో స్పీడ్ బ్రేకర్స్ తోపాటు మీర్రర్స్‌ను ఎర్పాటు చేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు భాద్యతతో కూడిన పోరాటం లాగా చేస్తే రోడ్డు ప్రమాదాలు శాతం తగ్గించవచ్చున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు సేఫ్టీ వారియర్స్ కూడా ఎర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పి ఆర్. శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ జగదీష్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, టూ టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ విజయ్ కృష్ణ, ఒంగోలు రూరల్ సీఐ ఎన్ శ్రీకాంత్ బాబు, ఆర్ ఐ రమణారెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిద్దలూరు - శ్రీశైలం ఆర్టీసీ సర్వీసు ప్రారంభం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీశైలానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం గిద్దలూరు ఆర్టీసీ డిపో నుండి నూతన బస్సు సర్వీసును స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ఆర్టీసీ డిపో ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొని నూతన బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్ర పర్యటనకు వెళ్లే భక్తులకు రవాణా ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఈ సర్వీసును అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఉపయోగపడే అనేక ఆర్టీసీ సర్వీసులను రద్దు చేశారని మండిపడ్డారు.? ప్రయాణికుల కనీస అవసరాలను కూడా పట్టించుకోలేదని విమర్శించారు. ?ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, గిద్దలూరు డిపోకు మరిన్ని నూతన బస్సులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి స్వయంగా స్టీరింగ్ పట్టి బస్సును నడిపారు. ఎమ్మెల్యే డ్రైవర్ సీటులో కూర్చుని బస్సు నడపడం చూసి అక్కడున్న ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు, కార్యకర్తలు ఆశ్చర్యానికి లోనవడమే కాకుండా, ఆయన ఉత్సాహాన్ని చూసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిత్ర లేఖనం పోటీల్లో గెలుపొందిన ఆర్టీసీ సిబ్బందికి బహుమతులు అందచేశారు. అదే విధంగా జీరో ఫెయిల్యూర్స్ అవార్డుకు గిద్దలూరు డిపో ఎన్నిక కావటంతో డిపో సిబ్బందిని అభినందిస్తూ ఇన్ఛార్జ్ డిఎం కు ప్రశంశా పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం సత్యనారాయణ, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, ఈడీ నాగేంద్ర ప్రసాద్, సిటీఎం రవికాంత్, ఇంచార్జ్ డిఎం మౌనిక, కనిగిరి, పొదిలి డిఎంలు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, కౌన్సిలర్లు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వసతిగృహాల్లోని సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: వసతి గృహాల్లోని సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి(డీఆర్వో) బీ.సీహెచ్.ఓబులేసు అన్నారు. పట్టణం లోని బీసీ బాలికల వసతిగృహాన్ని శనివారం సాయంత్రం ఆయన సందర్శించారు. అద్దంకి ఆర్డీవో కె. లక్ష్మీ ప్రసన్న, తహసీల్దార్ జీ. శ్రీచరణ్ అన్ని విభాగాలను పరిశీలించారు. విద్యార్థినులు నివాసముండే కిటికీలకు దోమలు రాకుండా ఏర్పాటు చేసిన జల్లెడ ధ్వంసం అవడాన్ని గుర్తించి తక్షణం దాతల సహకారంతో మరమ్మతులు చేయించాలని తహసీల్దార్ కు సూచించారు. విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా డీ.ఆర్.వో మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్నపుడు మాత్రమే బాగా చదువుకుని మంచి మార్కులు సాధించగలుగుతారన్నారు. డిసెంబరు నెలాఖరు వరకు అద్దంకి బాపట్లలో ఉండేదని, ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో కలిసినట్లు వివరించారు. ఆయన వెంట హాస్టల్ వార్డెన్ సుమలత, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.



## అర్హులందరికీ పింఛన్ పంపిణీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ ఒకరోజు ముందే పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్మ తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వృద్ధులకు వికలాంగులకు దివ్యాంగులకు క్రమం తప్పకుండా ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ చేసే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ముప్పాళ్ళపాడు సింగిల్ విండో ప్రెసిడెంట్ కుందురు నారాయణరెడ్డి, ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు చీకటి వెంకటసుబ్బయ్య, మండల కార్యదర్శి మాలపాటి తిరుపతిరెడ్డి (సుమిత్ర మెస్), యూనిట్ ఇంచార్జ్ దేవి రెడ్డి రాజరామిరెడ్డి, వృద్ధులు పాల్గొన్నారు.

## గోకుల్ మిషన్ ద్వారా లేగ దూడల ప్రదర్శన



మార్టూరు, మేజర్‌న్యూస్: పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు, సహకారం రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా లేగ దూడల ప్రదర్శన పశు ఆరోగ్య వైద్య శిబిరం ఈ రోజు మార్టూరు పశు వైద్యశాల నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కామినేని జనార్దన్,మార్టూరు పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్,రాష్ట్ తెలుగు దేశం పార్టీ మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ తొండెపు ఆదినారాయణ,బాపట్ల జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు కమ్మ శివ నాగేశ్వరావు,మాజీ ఉపసర్పంచ్ కాకోలు వెంకటేశ్వర్లు,బాపట్ల జిల్లా తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జంపని శ్రీనివాస రావు యూనిట్ కన్వీనర్ అడక గంగిరాజు,గ్రామ కమిటీ ట్రెజరర్ మరియు పశువైద్య సిబ్బంది చీ మోహన్ కృష్ణ,ఐజూ రావెళ్ల శ్రీనివాస్ అది యర్రగుంట్ల పద్మావతి,సహాయ సంచాలకులు జూ. రవి లైవ్ స్టాక్ అసిస్టెంట్, + గోపి లైవ్ స్టాక్ అసిస్టెంట్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, గ్రామ ప్రజలు, పశు పోషకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రావిపాటి మోహనరావు సేవలు అభినందనీయం




బాపట్ల మేజర్‌న్యూస్: పంచాయతీ రాజ్ శాఖ లో 39 సంవత్సరాలు పనిచేసి బాపట్ల మండలం లో అసిస్టెంట్ ఇంజనీర్ గా పదవీవిరమణ చేసిన రావిపాటి మోహనరావు అభినందనీయుడని ఏయంసి ఛైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి అన్నారు.శనివారం బాపట్ల ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన ఏఇ మోహన రావు పదవీవిరమణ సభ లో శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మోహన రావు తన ఉద్యోగ ప్రస్థానం లో అంకి త భావంతో పని చేశారని, అనేక గ్రామాల్లో రోడ్లు, ప్రభుత్వ భవనాలు నిర్మాణం లో గుత్తేదారులు, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ బిల్లు లు మంజూరు లో జాప్యం లేకుండా అందరి మన్ననలు పొందారని , ఇంజనీరింగ్ అసిస్టెంట్లను తన కుటుంబ సభ్యులు లాగా చూసుకుని,పని లో వారికి చక్కటి నైపుణ్యం తో శిక్షణ ఇచ్చి మంచి టీమ్ ని తయారు చేసిన ధన్యులని అని ఏయంసి ఛైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. ఎంపిడిఓ బి. బాబు రావు అధ్యక్షతన జరిగిన సభలో పం చాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజన్ బాబు, ముక్కామల సాంబశివరావు, బాజీ, వర్మ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రామారావు, రాంబాబు, ప్రసాద్, రాజన్న, డిప్యూటీ ఎంపిడివో లు పల్నాటి శ్రీరాములు, జి.రామకృష్ణ, జున్ను మరియమ్మ,పరిపాలన అధికారులు చక్రధరరావు,రజని, అసిస్టెంట్ ఇంజనీర్లు రమేష్, గోవర్ధన్ బాషా ,పులివర్తి నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు. మోహన రావు,వాసవి దంపతులను బాపట్ల మండల ప్రజా పరిషత్ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సత్కరించారు.

## వేటపాలెంలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దహనం




వేటపాలెం, మేజర్‌న్యూస్ : చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు వేటపాలెం సెంటర్‌లో శనివారం వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు దిష్టిబొమ్మను కూటమి నాయకులు దహనం చేశారు. అసభ్య పదజాలంతో చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటోకు పాలాభిషేకం నిర్వహించారు. అలాగే అంబటి రాంబాబు వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలంటూ వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో కూటమి నాయకులు ఫిర్యాదు కూడా చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎనిమిది మందికి వృత్తి విద్యా పురస్కారాలు

మార్టూరు, మేజర్ న్యూస్: తమ వృత్తుల ద్వారా సమాజానికి సేవ చేస్తున్న ఎనిమిది మందికి శుక్రవారం రాత్రి మార్టూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచివిద్యా పురస్కారాలు అందజేశారు. స్థానిక ఎఫర్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజుపాలెం గ్రామానికి చెందిన విశ్రాంత మిలటరీ అధికారి గద్దె వెంకట బద్రి సాయి శంకర్, మండల విద్యాశాఖ అధికారి ఎం.సి.హెచ్ వస్రం నాయక్, మార్టూరు పంచాయతీ కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు, డ్రో ణాదు ల ఆర్ఎంపి వైద్యులు గంగాధర రామాంజనేయులు, కోనంకి ఆశా వర్కర్ బండారు శాలిం కుమారి, వలపర్లకు చెందిన గంజి శ్రీనివాసరావు, సిద్దా బత్తిని

మారుతి శేఖర్, వంగవోలు నాగేశ్వరరావు లకు పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించి సన్మానించారు. కార్యక్రమం లో మార్టూరు రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాదాల సాంబశివరావు, చెరుకూరి నాగేశ్వరరావు ఇతర ప్రతినిధులు గోనుగుంట్ల రవికుమార్, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, ఎఫర్ట్ డైరెక్టర్ జే.వి. మోహన్ రావు, ఇంటూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీ జావేద్‌కు ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు

యద్దనపూడి, మేజర్‌న్యూస్:గ్రూప్1 పరీక్షల్లో ప్రతిభ చూపి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) గా ఎంపికైన యద్దనపూడి ఎంపీడీఓ జావేద్ కు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల విడుదలైన గ్రూప్1 పరీక్ష ఫలితాల్లో జావేద్ మంచి ర్యాంకు సాధించి డీఎస్పీగా ఎంపిక కావడం అభినందనీయమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. కష్టపడి, పట్టుదలతో ఎంపీడీఓ స్థాయి నుంచి డీఎస్పీ స్థాయికి చేరుకోవడం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఎమ్మెల్యే ఏలూరి ఆకాంక్షించారు. గుంటూరు జిల్లా తాడికొండ రావేలకు చెందిన జావేద్, కాలికట్ ఎన్ఐటీలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించారు. అనంతరం ప్రభుత్వ సేవల పట్ల ఆసక్తితో పోటీ పరీక్షలకు సిద్ధమై అటవీ శాఖలో సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. పల్నాడు జిల్లా సిరిగిరిపాడులో విధులు నిర్వహించారు. 2018లో ఎంపీడీఓగా ఎంపికై, ప్రస్తుతం బాపట్ల జిల్లా యద్దనపూడి మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో డీఎస్పీగా ఎంపిక కావడం విశేషంగా నిలిచిందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో వెంకటరెడ్డి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేద ప్రజలకు వరం అని మండల పిఏసిఎస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండలం లోని ఉప్పలపాడు గ్రామంలో పింఛన్లు పంపిణీలో వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచేలా ఒకరోజులో పింఛన్లు పంపిణీచేసి రికార్డు సృష్టించినట్లు అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనతికాలంలోనే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు టిడిపి కూటమి ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లె వెంకటరెడ్డి, నాయకులు షేక్ ఖాజావలి, చాంద్ బాషా, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుడు దొంతిని స్వామిరెడ్డి మృతి



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం వేటపాలెంలోని సర్వోదయ కాలనీకి చెందిన సీనియర్ నాయకుడు దొంతిని స్వామి రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.మృతి వార్త తెలుసుకున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్ట సమయంలో పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కుటుంబానికి భరోసా ఇచ్చారు. స్వామి రెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మృతితో వేటపాలెం ప్రాంతం ఒక సీనియర్ నాయకుడిని కోల్పోయిందని పలువురు విచారం వ్యక్తం చేశారు.